www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 4 సంచిక -13 ఆదివారం 26 ఏప్రిల్ 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -8 వెల - 3/- 01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## ఎమ్మెల్సీలకు గవర్నర్ ఆమోదం

**అజహరుద్దీన్, కోదండరామ్‌కు ఊరట**

**త్వరలో విడుదల కానున్న గెజిట్**



**హైదరాబాద్‌ఏప్రిల్ 25. (ప్రజావినికిడి):** గవర్నర్ కోటా ఎమ్మెల్సీలకు ఎట్టకేలకు ఆమోదం లభించింది. ఏడాది క్రితం పంపిన ఫైల్‌కు గవర్నర్ తాజాగా ఆమోద ముద్ర వేశారు. ఇందుకు సంబంధించి త్వరలో గెజిట్ నోటిఫికేషన్ వెలువడనుంది. దీంతో తెలంగాణలో గవర్నర్ కోటాలోని నామినేటెడ్ ఎమ్మెల్సీల వ్యవహారం ఒక కొలిక్కి వచ్చింది. గత ప్రభుత్వం నుంచి సాగుతున్న ఉత్కంఠకు స్వస్తి పలుకుతూ, గవర్నర్ కోటాలో ఇద్దరు కీలక నేతలకు లైన్ క్లియర్ అయింది. ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ ను ప్రత్యేకంగా కలిసి, ఈ రెండు**మిగతాది 2లో...**



# అందరికోసం పనిచేస్తా..!



## కవిత కొత్త పార్టీ.. తెలంగాణ రాష్ట్ర సేన

**తెలంగాణ కోసం పిడికిలి బిగించి కొట్లాడినం**

**నా చెమటను చిందించి..పోరాటం చేశా**

**సామాజిక తెలంగాణ కల సాకారం కాలేదు**

**తెలంగాన కోసం పోరాడిన వారంతా మోసపోయారు**

**మునుపటి కెసిఆర్..ఇప్పుడు లేడన్నది సత్యం**

**పాలమూరు-రంగారెడ్డిని కూడా పూర్తి చేసుకోలేదు**

**అందుకే ప్రజల పక్షాన..ప్రజల కోసం టిఆర్ఎస్‌తో వచ్చా**

**పార్టీ పేరు, జెండా, ఎజెండాను ప్రకటించిన కవిత**

**హైదరాబాద్ ఏప్రిల్ 25. (ప్రజావినికిడి):** తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భవించింది. కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో ఏర్పాటు చేసిన భారీ సభలో పార్టీ పేరును కవిత ప్రకటించారు. అనంతరం కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో ఉన్నమూడు పార్టీలు తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడం లేదన్నారు. బిఆర్ఎస్ పదేళ్ల అవినీతి, కాంగ్రెస్ మోసం, బిజెపిల చేతగానితనం కారణంగా తెలంగాణ రాష్ట్రస సేన ఏర్పాటు తప్పలేదన్నారు.**మిగతాది 2లో...**

## అమెరికాతో ప్రత్యక్ష చర్చలు ఉండవు

**యుద్ధం ముగింపునకు డిమాండ్లు ఇవే**

**ఇరాన్ జాబితా అందజేత**

**పాక్ అధికారులతోఇరాన్ విదేశాంగమంత్రి అరాగ్చీ భేటీ**

**చర్చల కోసం పాక్‌కు వెళ్లొద్దు : అమెరికా ప్రతినిధులకు ట్రంప్ ఆదేశం**



**ఇస్లామాబాద్ :ఏప్రిల్ 25 (ప్రజావినికిడి):** ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ శనివారం పాకిస్తాన్ అధికారులతో ఇస్లామబాద్‌లో సమావేశమయ్యారు. మరోవైపు ఇరాన్‌తో శాంతి చర్చల నిమిత్తం అమెరికా దౌత్యవేత్త స్టీవ్ విట్‌కాఫ్, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ ఇస్లామాబాద్ చేరుకుంటు న్నారు. చర్చలలో పురోగతి కన్పిస్తే అమెరికా ఉపా ధ్యక్షుడు జేడీ వాన్స్ కూడా ఇస్లామాబాద్ వస్తారు. అయితే అమెరికాతో ప్రత్యక్ష చర్చల ప్రసక్తే లేదని ఇరాన్ విదేశాంగ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఖై స్పష్టం చేశారు. యుద్ధం ముగించాలంటే ప్రతిపాదిత డిమాండ్లు పరిష్కరించాల్సిందేనని ఇరాన్ స్పష్టం చేసింది. వారిచ్చిన అభిప్రాయాలు, **మిగతాది 2లో...**

## ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పర్యటన ఖరారు

**మే 9న తెలంగాణకు రానున్న ప్రధాని మోదీ**

**పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న మోదీ**

**పరేడ్ మైదానంలో భారీ బహిరంగ సభ**



**హైదరాబాద్‌ఏప్రిల్ 25. (ప్రజావినికిడి):** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వచ్చే నెలలో తెలంగాణలో పర్యటించనున్నారు. మే 9వ తేదీన ఆయన రాష్ట్రానికి రానున్నారు. ఈ మేరకు ఆయన రాష్ట్ర పర్యటన ఖరారైంది. పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు. హైదరాబాద్ నగరంలోని పరేడ్ మైదానంలో భారీ**మిగతాది 2లో...**

## 2027 ఫిబ్రవరి నుంచి రెండో దశ జనగణన

**ఆసుపత్రి, బడి, గుడి, గుడిసె అన్నీ లెక్కిస్తాం**

**: జనగణన తెలంగాణ డైరెక్టర్**

**తెలంగాణ భౌగోళిక పరిధిలో ఉన్న ప్రతి ఇంటిని లెక్కిస్తామన్న తెలంగాణ డైరెక్టర్**

**ఒక భవనంలో ఉండే ప్రతి కుటుంబాన్ని పరిగణనలోకి తీసుకుంటామని వెల్లడి**

**హైదరాబాద్‌ఏప్రిల్ 25 (ప్రజావినికిడి):** జనగణన తెలంగాణ డైరెక్టర్ భారతి హోళికెరె జనాభా లెక్కల సేకరణ వివరాలను శనివారం మీడియాకు వివరించారు. తెలంగాణ భౌగోళిక పరిధిలో ఉన్న ప్రతి ఇంటిని లెక్కిస్తామని ఆమె వెల్లడించారు. ప్రతి నిర్మాణాన్ని లెక్కలోకి తీసుకుంటామని తెలిపారు. ఆసుపత్రి, బడి, గుడి, గుడిసె, అద్దె భవనం ఇలా అన్నింటి గణన జరుగుతుందని వెల్లడించారు. అలాగే ఒక భవనం లేదా కాంప్లెక్స్‌లో ఉండే ప్రతి కుటుంబాన్ని**2లో...**



## ఆర్టీసీ విలీనానికి ఓకే

**రెండు రోజుల సమ్మెలోనే పలుమార్లు కార్మికులతో చర్చలు జరిపామని మంత్రి పొన్నం ప్రభాకర్‌వెల్లడి**

**కార్మిక సంఘాల ఎన్నికలు, 11 శాతం పీఆర్సీ ప్రకటనకు అంగీకరించినట్లు వెల్లడి**

**ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్న మంత్రి**

**హైదరాబాద్ ఏప్రిల్ 25 (ప్రజావినికిడి):** ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం సహా పలు డిమాండ్లకు తమ ప్రభుత్వం అంగీకరించిందని తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్‌లు , అధికార ప్రతినిధులతో ఆయన వర్చువల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, రెండు రోజుల సమ్మెలోనే పలుమార్లు కార్మికులతో చర్చలు జరిపినట్లు తెలిపారు.వారి చిరకాల స్వప్నమైన ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం, కార్మిక సంఘాల ఎన్నికలు, 11 శాతం పీఆర్సీ ప్రకటన పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని తెలిపారు. ప్రభుత్వం డిమాండ్లకు అంగీకరించడంతో కార్మికులు **మిగతాది 2లో...**





## 47 మంది మావోల లొంగుబాటు

**హైదరాబాద్‌లో 47 మంది మావోయిస్టుల సామూహిక లొంగుబాటు**

**డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో ఆయుధాలు అప్పగించిన మావోలు**

**లొంగిపోయిన వారిలో అత్యధికులు ఛత్తీస్‌గఢ్ వాసులే**

**ఆయుధాలు వీడి జనజీవనంలోకి రావాలని డీజీపీ పిలుపు**

**హైదరాబాద్‌ఏప్రిల్ 25. (ప్రజావినికిడి):** తెలంగాణలో మావోయిస్టు ఉద్యమానికి భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఏకంగా 47 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర పోలీస్ ప్రధాన కార్యాలయంలో డీజీపీ శివధర్ రెడ్డి సమక్షంలో ఈ లొంగుబాటు జరిగింది. ఈ సందర్భంగా వారు 34 అత్యాధునిక ఆయుధాలను పోలీసులకు అప్పగించారు.**మిగతాది 2లో...**

## ఏరోస్పేస్ హబ్‌గా తెలంగాణ

**2047 నాటికి ఈ రంగంలో ప్రపంచాన్ని శాసిస్తాం**

**: ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి**

**ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1ను శ్రీహరికోటకు జెండా ఊపి పంపిన సీఎం**







## భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

**ఒకేసారి 30 మందికి ట్రాన్స్‌ఫర్**

**ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్‌గా జీ ముకుందరెడ్డి**

**నారాయణ్‌పేట్ కలెక్టర్‌గా సీహెచ్ ప్రియాంక**

**హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా ప్రియాంక అల**

**-పలు జిల్లాల కలెక్టర్ల మార్పు**

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అందరికోసం పనిచేస్తా..!

(మొదటి పేజీ తరువాయి)

ఈ మూడు పార్టీలకు వ్యతిరేకంగా పోరాడడమే ఎజెండగా ఐదు ప్రధాన హామీలతో పాంచజన్యం పూరించారు. ఏ కలలతో తెలంగాణ తెచ్చుకున్నామో అవి నిజం కాలేదన్నారు. తను తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్నారు. జాగృతి కార్యకర్తలు తెలంగాణ సాంస్కృతిక దీపాన్ని పదిలంగా కాపాడుకున్నారని చెప్పారు. కాళరాత్రిలో కాగడా వలే తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి ఉద్యమకారులకు వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నాం. ఇవాళ నా జీవితంలో మరిచిపోలేని రోజు అవుతుంది. తెలంగాణ భవిష్యత్ రాసుకోవడానికి మనందరి భాగస్వామ్యం కావాలి. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ ఉద్యమ రథం దారి తప్పింది. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించాం. కానీ, రైతులకు బేడీలు పడ్డాయి.. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం.. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బతికింది. మనం అనుకున్న తెలంగాణ రాలేదనేది ముమ్మాటికీ వాస్తవం. ఆనాడు పరిపాలించిన కుటుంబంలో నేను కూడా ఒక భాగం. అందుకే కొన్ని విషయాల్లో సిగ్గుపడుతున్నా. తెలంగాణ ప్రజలను క్షమించాలని కోరుతున్నా అని ప్రకటించారు. తెలంగాణ సాధించినందుకు చాలా గర్వపడుతున్నా.



జన్మధన్యమైందని భావిస్తున్నా. కానీ, తప్పులో నాకూ భాగం ఉన్నందుకు క్షమాపణ చెబితే సరిపోదు. సామాజిక తెలంగాణ కోసం నడుం బిగించి కష్టపడి పని చేయాలి. పని చేయడం కోసమే తెలంగాణ రాష్ట్ర సేన (టీఆర్ఎస్) ప్రజల ముందుకు వచ్చిందని అన్నారు. మా పని తీరు ఎలా ఉంటుందో ప్రజలు చూస్తారు. ప్రజలకు మంచి చేయాలంటే పోరాడితే సరిపోదు.. రాజకీయ అధికారం ఉండాలి. అది తోడైతేనే ప్రజలకు మంచి చేయగలం. ఏ పార్టీకైనా ఆత్మ, నేపథ్యం ఉండాలి. బీఆర్ఎస్ సాంకేతికంగా ఉన్నా ఆత్మను కోల్పోయింది. బీఆర్ఎస్ ఆత్మ కోల్పోయినందుకే తెలంగాణ రాష్ట్ర సేన వచ్చింది. నాటి టీఆర్ఎస్ కోసం నా రక్తం, చెమట, సమయం ధారపోశా. పార్టీ బలోపేతం కోసం పని చేశా. ఆనాటి కేసీఆర్ వేరు.. ఇప్పటి కేసీఆర్ వేరు. చేనేత కార్మికులు చనిపోతుంటే.. ఆనాటి కేసీఆర్ భిక్షాటన చేశారు. ఇవాళ్టి కేసీఆర్ మారిన మనిషి.. మర మనిషి.. మన మనిషి కాదు. ఎక్కడ చిన్న కష్టం వచ్చినా ఆ సార్ రారు.. ఎందుకంటే ఆయన మారిన మనిషి. గుంటనక్కలు, తోడేళ్ల చేతిలో కేసీఆర్ ఖైదీ అయ్యారు. పంజాబ్, గుజరాత్, బిహార్ వెళ్లి జాతీయ పార్టీ పెట్టాలని చూశారు. కేంద్రంతో గొడవ పెట్టుకోకుండా ఉండి ఉంటే పాలమూరు పూర్తయ్యేది. నేను ఎన్ని మాట్లాడినా బీఆర్ఎస్ నేతలు బయటకు వచ్చి జవాబివ్వట్లేదు. సమాధానం చెప్పకపోతే.. ప్రజలే బయటకు లాగి జవాబు చెప్పేలా చేస్తారని కూడా చిన్న హెచ్చరిక చేశారు. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్నా. అమ్మతనంతో పాలన చేస్తేనే బిడ్డలకు కష్టం వస్తే తీరుస్తుంది. తెలంగాణలో ఏళ్ల తరబడి భూస్వామ్య వ్యవస్థ నడిచింది. ఎందరో మహనీయులు పోరాడితే కొంత సమానత్వం వచ్చింది. మలిదశ ఉద్యమంలో కేసీఆర్, ఉద్యమకారులు పోరాడితే కొత్త రాష్ట్రం వచ్చింది. రాజకీయ శక్తితో పోరాటాలు మిళితం చేసి సామాజిక న్యాయ తెలంగాణ సాధిస్తాం. భాజపాకి రాష్ట్ర ఏర్పాటే ఇష్టం లేదు. 'తల్లిని చంపారు.. పిల్లను బతికించారని' ఒకరు అన్నారు. భారత్, పాక్ విడదీసినట్లు తెలుగు రాష్ట్రాలను విభజించారని మరో ఎంపీ చెప్పారు. అయినా, భాజపా బానిస ఎంపీలు ఒక్క మాట మాట్లాడలేదు. తెలంగాణ నుంచి 7 మండలాలు లాక్కుంటే భాజపా ఎంపీలు మాట్లాడరు. విభజన హామీలు నెరవేర్చకపోతే భాజపా ఎంపీలు మాట్లాడరు. సామాజిక న్యాయానికి బద్ధ వ్యతిరేకి భాజపా. తెలంగాణ భాజపా ఎంపీలకు సవాల్ విసురుతున్నా.. తెలంగాణ తల్లి బిడ్డలైతే ఏపీలో కలిసిన కనీసం 5 గ్రామాలను వెనక్కి వచ్చేలా చూడాలి. భద్రాచలం వద్ద ఉన్న 5 గ్రామాలు పోతే రాముడి గుడి మునుగుతుంది. గ్రామాలను వెనక్కి తీసుకురావడానికి జాగృతి తరఫున కేంద్రానికి లేఖ రాశాం. మూడు పార్టీలపై అలుపెరగని పోరాటానికి కార్యకర్తలంతా సిద్ధం కావాలని కవిత అన్నారు.

# అమెరికాతో ప్రత్యక్ష చర్చలు ఉండవు

(మొదటి పేజీ తరువాయి)

ఆందోళనలను పాకిస్తాన్ ద్వారా అమెరికాకు చేరవేస్తామని ఆయన చెప్పారు. చర్చలపై ఇరాన్, అమెరికా పరస్పర విరుద్ధ ప్రకటనలు చేస్తుండడంతో గందరగోళం నెలకొంది. అసలు శాంతి చర్చలు జరుగుతాయా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

చర్చల విషయంలో ఇరాన్ వైపు నుంచి 'కొంత పురోగతి' కన్పిస్తోందని శ్వేతసౌధం చెబుతోంది. అమెరికా డిమాండ్లను నెరవేర్చే విషయంలో ఇరాన్ తమకు ఓ ఆఫర్ ఇస్తుందని చెబుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆ వివరాలు మాత్రం తెలియవని అంటున్నారు. ఇరాన్ ఆఫర్‌ను పరిశీలి స్తామని ఆయన చెప్పారు. యురేనియం శుద్ధి కార్యక్ర మానికి ఇరాన్ స్వస్తి చెప్పాల్సి ఉంటుందని, హోర్ముజ్ జలసంధిలో నౌకలు స్వేచ్ఛగా రాకపోకలు సాగించేం దుకు వీలు కల్పించాలని, అప్పుడే ఒప్పందం సాధ్యప డుతుందని స్పష్టం చేశారు. కాగా అమెరికాతో ప్రత్యక్ష చర్చలు జరిపే అంశం తమ ఎజెండాలోనే లేదని ఇరాన్ మీడియా కుండబద్దలు కొట్టింది. పాకిస్తాన్ పర్యటనలో అరాగ్చీ 'అణు చర్చలు' జరపబోరని, కేవలం ద్వైపాక్షిక అంశాలనే ప్రస్తావిస్తారని ఇరాన్ జాతీయ భద్రతా కమిటీ అధిపతి ఇబ్రహీం అజిజి తెలిపారు. అరాగ్చీ తన పర్యటనలో పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్, సైనిక దళాల ప్రధానాధికారి అశిం మునీర్‌తో కూడా సమావేశమయ్యే అవకాశం ఉంది. ఇదిలావుండగా అనిశ్చితి కొనసాగుతున్నప్పటికీ ఇరాన్, అమెరికా మధ్య రెండో విడత చర్చల కోసం పాకిస్తాన్ తన ప్రయత్నాలు కొనసాగిస్తోంది. ఇరు పక్షాలను చర్చల వేదిక వద్దకు తీసుకొచ్చేందుకు తెర వెనుక ప్రయత్నాలు చేస్తోంది.

చైనా చమురు రిఫైనరీపై ట్రంప్ ఆంక్షలు

చైనాకు చెందిన ఓ ప్రధాన చమురు శుద్ధి కర్మాగారంపై ట్రంప్ ప్రభుత్వం ఆంక్షలు విధించింది. ఇరాన్ చమురును రవాణా చేస్తున్నాయన్న కారణం తో నలభై షిప్పింగ్ కంపెనీలు, నౌకలపై కూడా ఆంక్ష లు విధిస్తూ ట్రంప్ ప్రభుత్వం శుక్రవారం నిర్ణయం తీసుకుంది. ఇరాన్‌తో వ్యాపారం చేసే కంపెనీలు, దేశాలపై సెకండరీ ఆంక్షలు విధిస్తానంటూ ట్రంప్ ప్రభుత్వం ఇదివరకే హెచ్చరికలు జారీ చేసింది. ఇరాన్‌కు కీలక ఆదాయ వనరుగా ఉన్న చమురు ఎగుమతులను అడ్డుకోవాలన్న అమెరికా ప్రభుత్వ ప్రణాళికలో ఈ ఆంక్షలు భాగమేనని అసోసియేటెడ్ ప్రెస్ తెలిపింది. అంతర్జాతీయ ఇంధన సరఫరాలకు కీలకంగా ఉన్న హోర్ముజ్ జలసంధిని అమెరికా ఇప్ప టికే దిగ్బంధించిన విషయం తెలిసిందే. అమెరికా, చైనా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్, జిన్‌పింగ్ మధ్య కొద్ది వారాలలో బీజింగ్‌లో చర్చలు జరగనున్న తరుణంలో ఈ ఆంక్షలు అమలులోకి రావడం గమనార్హం.

తాజాగా అమెరికా ఆంక్షలకు గురైన వాటిలోఁ ఓడరేవు నగరమైన డాలియన్‌లోని హెంగ్లీ పెట్రో కెమికల్ కేంద్రం ఉంది. ఇది రోజుకు సుమారు నాలు గు లక్షల బ్యారల్స్ ముడి చమురును ప్రాసెస్ చేస్తుం ది. చైనాలోని అతి పెద్ద స్వతంత్ర రిఫైనరీలలో ఇది ఒకటి. హెంగ్లీకి 2023 నుంచి ఇరాన్ ముడి చమురు నౌకలు వస్తున్నాయని అమెరికా ఆర్థికశాఖ తెలిపింది. ఇది ఇరాన్ సైన్యానికి వందల మిలియన్ల ఆదాయాన్ని సమకూర్చిందని ఆరోపించింది. ఓ ఇరాన్ వ్యతిరేక గ్రూప్ ప్రకారం టెహ్రాన్ చమురును కొనుగోలు చేస్తు న్న అనేక చైనా కేంద్రాలలో హెంగ్లీ ఒకటి. ఇరాన్ తన చమురును అంతర్జాతీయ మార్కె ట్లకు తరలించేం దుకు నౌకలు, మధ్యవర్తులు, కొనుగోలుదారులపై ఆధారపడుతోందని, వారందరి నెట్‌వర్క్ పైన ఉచ్చు బిగిస్తామని అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెస్సెంట్ చెప్పారు.

ఇరాన్‌తో వ్యాపారంచేస్తే సెకండరీ ఆంక్షలు విధి స్తామంటూ అమెరికా ఆర్థికశాఖ ఈ నెల ప్రారంభం లో చైనా, హాంగ్‌కాంగ్, యూఏఈ, ఒమన్ దేశాల లోని ఆర్థిక సంస్థలకు లేఖలు రాసింది. ఆయా దేశా లు ఇరాన్ చట్టవిరుద్ధ కార్యకలాపాలను అనుమతిస్తు న్నాయని ఆరోపించింది. ఇరాన్ చమురును కొను గోలు చేస్తేఁఇరాన్ సొమ్ము మీ బ్యాంకులకు చేరితే సెకండరీ ఆంక్షలు విధించేందుకు సిద్ధంగా ఉన్నా మని బెస్సెంట్ ఈ నెల 15న విలేకరుల సమావేశం లో ఆయా దేశాలకు సంకేతాలు పంపారు. పర్షియన్ గల్ఫ్‌లో చమురు, సహజవాయువు నౌకల రవాణాకు అంతరాయం ఏర్పడుతుండడంతో అంత ర్జాతీయ ఇంధన వాణిజ్యం తీవ్ర ఒడిదుడుకులను ఎదుర్కొం టోంది. ఈ పరిస్థితులలో అమెరికా విధిం చిన ఆంక్షల కారణంగా చమురు ధరలు పెరిగే అవకాశం ఉంది.

# ఏరోస్పేస్ హబ్‌గా తెలంగాణ

## 2047 నాటికి ఈ రంగంలో ప్రపంచాన్ని శాసిస్తాం : ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి

## ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1ను శ్రీహరికోటకు జెండా ఊపి పంపిన సీఎం

**హైదరాబాద్‌ఏప్రిల్ 25. (ప్రజావినికిడి):**
దేశంలో ఏరోస్పేస్ హబ్‌గా తెలంగాణ అవతరించనుందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ తయారు చేసిన భారతదేశపు తొలి ప్రయివేటు ఆర్బిటల్ రాకెట్ విక్రమ్-1ను శనివారం ఆయన ప్రారంభించారు. హైదరాబాద్‌లోని జీఎంఆర్ ఏరో స్పేస్ పార్క్‌లోని మ్యాక్స్-క్యూ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి సీఎంతో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, పలువురు అధికారులు హాజరయ్యారు. ప్రీ ఫ్లైట్ పరీక్షలన్నింటినీ పూర్తి చేసుకుని తదుపరి ప్రయోగం కోసం శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్‌కు ఇది చేరుకోనుంది. అంతకు ముందు జరిగిన కార్యక్రమంలో సీఎం మాట్లాడుతూ ఏరోస్పేస్ రంగంలో అగ్రగామిగా నిలిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున కృషి చేస్తున్నదని అన్నారు. ఉపగ్రహాలను అంతరిక్షంలోకి తీసుకు వెళ్లేందుకు భారతదేశపు మొట్టమొదటి ప్రయివేట్ ఆర్బిటల్ రాకెట్‌ను హైదరాబాద్‌లో అభివృద్ధి చేయడం ఏరోస్పేస్ రంగంలో రాష్ట్రాభివృద్ధికి ఇదొక మైలురాయని అభివర్ణించారు. స్కైరూట్ సంస్థ 2022లో తన తొలి రాకెట్‌ను ప్రయోగించిందనీ, అయితే ఇంత తక్కువ సమయంలోనే ఆర్బిటల్ ప్రయోగ దశకు చేరుకోవడం హర్షణీయమని అన్నారు. ఏరోస్పేస్ రంగంలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. బోయింగ్, ఎయిర్‌బస్, సాఫ్రాన్ వంటి ప్రపంచ స్థాయి దిగ్గజాలు రాష్ట్రంలో ఇప్పటికే ఉన్నాయని గుర్తు చేశారు. 2047 నాటికి ఏరోస్పేస్ రంగంలో తెలంగాణ ప్రపంచాన్ని శాసించే దశకు చేరుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం,



2023-24, 2024-25 మధ్యలో దేశంలోనే ఇంజినీరింగ్ ఎగుమతుల్లో తెలంగాణ 117.9 శాతం అత్యధిక వృద్ధిని నమోదు చేసిందన్నారు. ప్రపంచ విశ్వవిద్యాలయాలు, పారిశ్రామిక దిగ్గజాలతో భాగస్వామ్యాల ద్వారా ఏరోస్పేస్ రంగం అవసరాల కోసం యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన చర్యలపై తమ ప్రభుత్వం దృష్టి సారిస్తుందన్నారు. అందుకు అవసరమైన విధానాలు, మౌలిక సదుపాయాలు, ప్రతిభతో స్కైరూట్ వంటి కంపెనీలకు మద్దతు ఇవ్వడానికి తమ ప్రభుత్వం ముందుంటుందని తెలిపారు. పరిశ్రమల అవసరాలకనుగుణంగా ప్రతిభావంతులకు నైపుణ్య శిక్షణ ఇస్తామన్నారు. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లు (ఏటీసీలు) త్వరలో ఉన్నతీకరించబడనున్న పాలిటెక్నిక్ కళాశాలల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను ఆయన వివరించారు. స్కైరూట్ సంస్థ తమకు అవసరయ్యే నిపుణుల కోసం హైదరాబాద్‌లోని మల్లేపల్లిలో ఉన్న ఏటీసీని సందర్శించాల్సిందిగా సీఎం ఈ సందర్భంగా ఆహ్వానించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతి విద్యార్థిపై సంవత్సరానికి రూ.1.08 లక్షలు ఖర్చు చేస్తున్నప్పటికీ, ఫలితాలు ఆశించిన స్థాయిలో రావడం లేదని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి సమగ్ర ప్రణాళికను రూపొందించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి. అజిత్‌రెడ్డి, స్కైరూట్ సహ వ్యవస్థాపకుడు నాగ భరత్ డాకా తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని నరేంద్రమోదీ తెలంగాణ పర్యటన ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

బహిరంగ సభకు బీజేపీ ఏర్పాట్లు చేస్తోంది. నరేంద్ర మోదీ మూడోసారి ప్రధానమంత్రి అయ్యాక తెలంగాణకు రావడం ఇదే మొదటిసారి.

ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ఆయన తెలంగాణకు వస్తారు. తెలంగాణ పర్యటనలో భాగంగా ఎంఎంటీఎస్ ఫేజ్-2ను ప్రధాని మోదీ జాతికి అంకితం చేయనున్నారు. బీబీనగర్ ఎయిమ్స్ హాస్పిటల్‌ను జాతికి అంకితం చేసే అవకాశముంది. రాష్ట్రంలో పలు జాతీయ రహదారులకు శంకుస్థాపన చేసే అవకాశముంది. కాగా, మల్లారెడ్డి యూనివర్సిటీలో నిర్వహించే కార్యక్రమానికి ప్రధాని మోదీని ఆహ్వానించారు. ఈ కార్యక్రమానికి హాజరవుతారా లేదా తెలియాల్సి ఉంది.

# 2027 ఫిబ్రవరి నుంచి రెండో దశ జనగణన

(మొదటి పేజీ తరువాయి)

పరిగణనలోకి తీసుకుంటామని అన్నారు. 2027 ఫిబ్రవరిలో రెండో దశ జనగణన మొదలయ్యేలోగా అన్నీ సిద్ధం చేస్తామని తెలిపారు. రెండో దశ జనగణనలో భాగంగా 2027 ఫిబ్రవరి నుంచి వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తామని అన్నారు. ఇళ్ల గణన కోసం బ్లాకులుగా విభజించి ఎన్యుమరేటర్లను కేటాయిస్తామని తెలిపారు. మే 11వ తేదీ నుంచి జూన్ 9 వరకు ఎన్యుమరేటర్లు ప్రతి ఇంటికి మార్కింగ్ చేస్తారని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి జనగణనకు సంబంధించిన యాప్ ద్వారా 33 ప్రశ్నలను అడిగి వాటిని పూరిస్తారని చెప్పారు. జనగణనకు సంబంధించి ఒక ఇంటి నుంచి ఒక మొబైల్ నెంబర్ తీసుకుంటామని చెప్పారు. భాషను, ఇంటి పెద్దల వివరాలు సరిగ్గా ఇవ్వాలని సూచించారు. మొబైల్ నెంబర్, భాష, ఇంటి పెద్ద పేర్లను ఒకసారి నమోదు చేస్తే, వాటిని మార్చడానికి వీలుండదని తెలిపారు.

# 47 మంది మావోల లొంగుబాటు

(మొదటి పేజీ తరువాయి)

లొంగిపోయిన వారిలో అత్యధికులు ఛత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన వారని అధికారులు తెలిపారు.

తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో 'ఆపరేషన్ కగార్' పేరుతో గ్రేహౌండ్స్, సీఆర్‌పీఎఫ్ బలగాలు చేపట్టిన ముమ్మర కూంబింగ్ ఆపరేషన్ల వల్లే ఈ పరిణామం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. పోలీసుల నిఘా పెరగడం, సాయుధ పోరాటంపై విరక్తి చెందడంతో జనజీవన స్రవంతిలో కలిసేందుకు వారు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ సామూహిక లొంగుబాటుతో రాష్ట్రంలో మావోయిస్టుల కార్యకలాపాలు దాదాపుగా ముగిసినట్లేనని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. దేశవ్యాప్తంగా మావోయిస్టు ఉద్యమానికి ఇది గట్టి దెబ్బగా పరిగణిస్తున్నారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ... ఇంత పెద్ద సంఖ్యలో మావోలు లొంగిపోయిన చివరి బ్యాచ్ బహుశా ఇదేనని, ఇకపై ఈ స్థాయిలో లొంగిపోవడానికి మావోయిస్టులు కూడా ఎక్కువ మంది లేరని అన్నారు. "హింస ద్వారా ఏ సమస్య పరిష్కారం కాదు. ఆయుధాలు విడిచిపెట్టి జనజీవనంలోకి రావాలి" అని ఇంకా అజ్ఞాతంలో ఉన్న కొద్దిమంది మావోయిస్టులకు ఆయన పిలుపునిచ్చారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పూర్తిస్థాయిలో పునరావాసం కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే హెల్త్ కార్డుల పంపిణీ ఉంటుందని తెలిపారు.

# ఆర్టీసీ విలీనానికి ఓకే

(మొదటి పేజీ తరువాయి)

సంతోషం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై మంత్రుల బృందం సుమారు 15 గంటలు చర్చించి వారి సమస్యలను పరిష్కరించి, సమ్మెను విరమింపజేశారని అన్నారు. ఆర్టీసీ కార్మికుల అంశాలపై ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కేడర్ సంబరాలు నిర్వహించాలని సూచించారు. ఆర్టీసీ కార్మికుల ప్రధాన డిమాండ్లను ప్రభుత్వం అంగీకరించిందని అన్నారు. ఆర్టీసీ విలీనం, కార్మిక సంఘాల ఎన్నికల నిర్వహణ, ఉద్యోగులకు 11 శాతం పీఆర్సీ ప్రకటనతో పాటు మిగిలిన సమస్యలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. గతంలో కార్మికులు 55 రోజుల పాటు సమ్మె చేస్తే గత ప్రభుత్వం ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆరోపించారు. ఆ రోజు సమ్మె సమయంలో 30 మంది ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ కార్మికులతో ప్రభుత్వానికి శత్రుత్వం ఉండదని, వారు కూడా కుటుంబ సభ్యులే అన్నారు. ఆత్మహత్య చేసుకున్న డ్రైవర్ శంకర్ గౌడ్ కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ కార్మికుల సమ్మె సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ వ్యవహరించిన తీరు సరికాదని అన్నారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ శవరాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

ఎన్నికల సమయంలో మనం ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని మంత్రి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఉద్యోగ నియామకాలు, కారుణ్య నియామకాలు, సర్వీసు నుంచి తొలగించిన వారిని ఉద్యోగాల్లోకి తీసుకోవడం జరిగిందని అన్నారు. రోజుకు 65 లక్షల మంది ప్రయాణికులు ఆర్టీసీలో ప్రయాణం చేస్తున్నారని తెలిపారు.

# ఎమ్మెల్సీలకు గవర్నర్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)

ఎమ్మెల్సీలను తప్పనిసరిగా ఆమోదించాలని కోరారు. దీంతో గవర్నర్ ఆ ఫైల్ ను తెప్పించుకొని, పరిశీలించారు. అనంతరం అప్రూవల్ ఇవ్వడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కోదండరామ్, సియాసత్ ఉర్దూ పత్రిక ఎడిటర్ అమీర్ అలీఖాన్ కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించారు. కానీ బీఆర్ఎస్ ఈ పేర్లపై కోర్టును ఆశ్రయించింది. దీంతో గవర్నర్ కూడా పెండింగ్ లో పెట్టారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కౌశిక్‌రెడ్డి, శ్రవణ్ దాసోజు పేర్లను ఇదే కోటాలో ప్రతిపాదించగా, అప్పటి గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ వారిని తిరస్కరించారు. వారు రాజకీయ నేపథ్యం ఉన్నవారని, సేవా,సాంస్కృతిక రంగాలకు చెందిన వారు కాదని గవర్నర్ గతంలో అభ్యంతరం తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో మళ్లీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కోదండరామ్, అమీర్ అలీ ఖాన్‌లను ప్రతిపాదించగా, బీఆర్ఎస్ నేతలు దీనిపై కోర్టుకు వెళ్లారు. వారిని ఎమ్మెల్సీగా నియమిస్తూ గవర్నర్ తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత 2025 ఆగస్ట్ 30న రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ఎమ్మెల్సీ స్థానాలను భర్తీ చేసే ప్రక్రియను చేపట్టింది. దీనిలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం కోదండరామ్, మహమ్మద్ అజహరుద్దీన్ పేర్లను గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా సిఫార్సు చేసింది. సుదీర్ఘ నిరీక్షణ అనంతరం రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వీరి నియామక ఫైళ్లపై సంతకం చేశారు.

# భారీగా ఐఏఎస్‌ల బదిలీలు

## ఒకేసారి 30 మందికి ట్రాన్స్‌ఫర్

## ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్‌గా జీ ముకుందరెడ్డి

## నారాయణ్‌పేట్ కలెక్టర్‌గా సీహెచ్ ప్రియాంక

## హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా ప్రియాంక అల -పలు జిల్లాల కలెక్టర్ల మార్పు

**హైదరాబాద్ ఏప్రిల్ 25. (ప్రజావినికిడి):**
రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. జిల్లా కలెక్టర్లు సహా పలు విభాగాల్లోని 30 మంది ఐఏఎస్‌లను ఒకేసారి ట్రాన్స్‌ఫర్ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు. పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా పనిచేస్తున్న సంజరుకుమార్ (1995)ను ఢిల్లీలోని తెలంగాణ భవన్ స్పెషల్ ఆఫీసర్‌గా బదిలీ చేశారు. ఖాళీ అయిన ఆయన స్థానాన్ని ఎమ్ దానకిషోర్ (1996)తో భర్తీ చేశారు. ఆయన ప్రస్తుతం తాను నిర్వహిస్తున్న స్పెషల్ చీఫ్ సెక్రటరీ టు గవర్నర్ అదనపు బాధ్యతలు కూడా నిర్వహిస్తారు. తెలంగాణ సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ కార్యదర్శిగా బీ విజియేంద్రను నియమించారు. ఈ పోస్టులో అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న సబ్యసాచిఘోష్‌ను రిలీవ్ చేశారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి (2010)ని లేబర్, ఎంప్లారుమెంట్, ట్రైనింగ్ అండ్ ఫ్యాక్టరీస్ డిపార్ట్‌మెంట్ కార్యదర్శిగా నియమించారు. ఆమె రెవెన్యూ శాఖ కార్యదర్శిగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు. ఈ పోస్టుల్లో ఇప్పటివరకు కొనసాగిన దానకిషోర్ (1996)ను రిలీవ్ చేశారు. ఇంటర్ బోర్డు కార్యదర్శిగా పనిచేస్తున్న కృష్ణ ఆదిత్య (2014)ను పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీగా నియమించారు. పౌరసరఫరాల శాఖ సీఈఓగా పనిచేస్తున్న జండగీ హన్మంతు కొండిబాను ఆరోగ్య శ్రీ సీఈఓగా నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న పీ ఉదరుకుమార్ (2016)ను జీహెచ్‌ఎంసీ గోల్కొండ జోనల్ కమిషనర్‌గా నియమించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ పీ ప్రియాంక (2016)ను రోడ్లు భవనాల శాఖ స్పెషల్ సెక్రటరీగా నియమించారు. గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శిగా బీఎమ్ సంతోష్ (2017)ను నియమించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి (2018)ని ఐటీశాఖ జాయింట్ సెక్రటరీగా నియమించారు. ఆయనకే గనుల శాఖ వీసీఎమ్‌డీగాకూడా అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇంటర్‌బోర్డు డైరెక్టర్‌గా అభిలాష అభినవ్ (2018) నియమితులయ్యారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
ఆదివారం 26 ఏప్రిల్ 2026

## మండే ఎండలో ప్రజలకు ఊరటనిచ్చే

# మజ్జిగ పంపిణీ ఏర్పాటు..

### మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి



**ఎల్బీనగర్,(ప్రజావినికిడి):**
శనివారం రోజు బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్జీవోస్ కాలనీ స్వామి వివేకానంద పార్క్ వద్ద వనస్థలిపురం భక్త సమాజం వారి ఆధ్వర్యంలో కేఎస్ అర్ ఆంజనేయులు సహకారంతో నిర్వహించిన వైశాఖ మాస సందర్భంగా ఉచిత మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొనడం జరిగింది.
ఈ సందర్భంగా లచ్చి రెడ్డి మాట్లాడుతూ, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజల దాహాన్ని తీర్చడం ప్రతి ఒక్కరి బాధ్యత.ప్రతి కాలనీ,ప్రతి వీధిలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి 'సేవే మా ధర్మం'అనే సందేశాన్ని సమాజంలో విస్తరించాలి అని మండే ఎండల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని చలివేంద్రం ఏర్పాటు చేయడం కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాకుండా, సామాజిక బాధ్యతగా భావిస్తున్నామని తెలియజేయడం జరిగింది.
ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి శ్రీధర్ రావు, భక్త సమాజం అధ్యక్షులు సిహెచ్ విఆర్కే మూర్తి, ఆంజనేయులు, వెంకట సాయిరాం, రవిశర్మ, ఉమాశంకర్, కృపాకరణ్, శిష్ట శర్మ,వెంకట ముత్యాలు,బాల నాగేశ్వర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, ఉపాధ్యక్షులు పవన్ రెడ్డి, నాయకులు మణిపాల్ రెడ్డి, శ్రీనివాస్,బీజేవైఎం అధ్యక్షులు సురేష్ కుమార్ తదితరులు ఉన్నారు.

## షాద్‌నగర్ వాలీబాల్ జట్టుకు

# గవర్నర్ చేతుల మీదుగా బహుమతులు

### ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవంలో షాద్‌నగర్ జట్టుకు ద్వితీయ బహుమతి




**షాద్ నగర్, (ప్రజావినికిడి):**ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవం సందర్భంగా పార్లమెంట్ స్థాయిలో గత నెల రోజులుగా నిర్వహించిన క్రీడా పోటీలలో షాద్‌నగర్ వాలీబాల్ జట్టు ప్రతిభ చాటుకుంది.ఈ పోటీలలో షాద్‌నగర్ జట్టు ద్వితీయ స్థానాన్ని సాధించి,గవర్నర్ చేతుల మీదుగా ట్రోఫీతో పాటు రూ.25,000 నగదు బహుమతిని అందుకుంది.ఈ సందర్భంగా గవర్నర్ మరియు ఎంపీ డీకే అరుణ జట్టును అభినందించి,భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో షాద్‌నగర్ నియోజకవర్గ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య,నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి,పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి,నియోజకవర్గ కోఆర్డినేటర్ వంశీకృష్ణ,లక్ష్మీకాంత్,వినోద్ తదితరులు పాల్గొన్నారు.అలాగే పెద్ద సంఖ్యలో క్రీడాకారులు మరియు అభిమానులు హాజరయ్యారు.

## ప్రత్యేక సమగ్ర ఓటర్ల జబితా సవరణలో మ్యాపింగ్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

### ,జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి




**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**



శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆర్డీవోలు,అన్ని మండలాల తహసిల్దార్లు,మున్సిపల్ కమిషనర్లు,ఎన్నికల విభాగం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో మ్యాపింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు.అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన పోలింగ్ కేంద్రాల బూత్ స్థాయి అధికారులు 2002 ఓటర్ల జాబితాలో ఎన్నికల మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు.బి ఎల్ ఓలు ప్రతి ఇంటికి వెళ్లి 18 సంవత్సరాల వయసు పైబడిన వారి వివరాలు సేకరించాలని, నిబంధనల ప్రకారం మ్యాపింగ్ తో పాటు డూప్లికేట్ ఓటర్లు, మరణించిన ఓటర్ల వివరాలను గుర్తించి ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి పరిశీలించి వివరాలను ధ్రువీకరించి తొలగించాలని సవరించాలని తెలిపారు.ఓటరు జాబితా సమగ్ర సవరణ కార్యక్రమం పై ప్రజలలో అవగాహన కల్పించాలని ఓటర్లను చైతన్యపరచాలని తెలిపారు. జిల్లాలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు కే శ్రీనివాస్,జిల్లా రెవెన్యూ అధికారి సంగీత,సిపియు సౌమ్య,సంక్షేమ శాఖ అధికారులు రామేశ్వరి దేవి పద్మావతి,ఆర్డీవోలు, ఎమ్మార్వోలు,మున్సిపల్ కమిషనర్లు,విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఒప్పుకుంటే 20 వేల కోట్లు అప్పు ఇప్పిస్తా..!

### ఎంపీ ఆర్. కృష్ణయ్య



**అంబర్ పేట్,(ప్రజావినికిడి):**
విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ను సీఎం రేవంత్ రెడ్డి ఇస్తానని ఒప్పుకుంటే కేంద్రం నుండి 20 వేల కోట్ల రూపాయలను అప్పు ఇప్పిస్తానని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య అన్నారు.
హైదరాబాద్ కాచిగూడలో బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్,బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు అనంతయ్య,బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఆర్ కృష్ణయ్య మాట్లాడారు.
రాష్ట్ర ప్రభుత్వానికి ఉద్దేశ పూర్వకంగానే ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించడం సీఎంకు ఇష్టం లేదని దుయ్యబట్టారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేయాలని కుట్ర చేస్తున్నారన్నారని ఆరోపించారు. బకాయిలు చెల్లించేందుకు అప్పులు దొరకడం లేదని సీఎం సాకులు చెబుతున్నారని అన్నారు. కాంట్రాక్టర్లకు వేల లక్షల కోట్లు ఇవ్వడానికి ఎక్కడ నుండే వస్తున్నాయని ప్రశ్నించారు. ప్రభుత్వానికి ఇష్టమైన పనికి అప్పులు పుడతాయి కానీ పేద విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వడానికి అప్పులు పుట్టడం లేదని చెప్పడం సిగ్గుచేటు అన్నారు.ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుప్పగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం మార్చిందని మండిపడ్డారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఆ తీరుపైనే వెళుతుందని ఎద్దేవా చేశారు. ఫీజు బకాయిల కారణంగా యాజమాన్యాల ఒత్తిడితో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు అధైర్యపడకుండా , పోరాటాల ద్వారా హక్కులను సాధించుకోవాలని కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఫీజు బకాయిల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వీడాలని కోరారు. లేనిపక్షంలో వేలాది మంది విద్యార్థులతో కలసి ముఖ్యమంత్రి ఇంటితో పాటు, సెక్రటేరియట్ ను కూడా ముట్టడిస్తామని కృష్ణయ్య హెచ్చరించారు. సమావేశంలో బీసీ నేతలు ఓబిసి సంఘం రాష్ట్ర అధ్యక్షులు వరప్రసాద్,బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ ప్రసాద్,మోడీ రాందేవ్,సతీష్ జిల్లపల్లి అంజి, బలరాం తదితరులు పాల్గొన్నారు.

# సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి








**ఎల్బీనగర్, (ప్రజావినికిడి):**
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో వనస్థలిపురం చత్రపతి శివాజీ గ్రౌండ్‌లో నిర్వహించిన సమ్మర్ కోచింగ్ క్యాంప్‌ను ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి సెలవుల్లో పిల్లలు అదేవిదంగా యువతకు క్రీడలు, ఫిట్‌నెస్, నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఇలాంటి శిక్షణ శిబిరాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు.ఈ శిబిరాలు పిల్లలలో శారీరక,మానసిక, సామాజిక అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు.
పిల్లలలో టాలెంట్ పెంపొందించడం, సెలవుల్లో ఖాళీగా ఉండకుండా సమయాన్ని ఉపయోగకరంగా వినియోగించడం, ఆరోగ్యకరమైన జీవనశైలి అలవాటు చేయడం,శారీరక దృఢత్వం పెరగడం, క్రమశిక్షణ అలాగే టీమ్‌వర్క్ నేర్చుకోవడం వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో స్పోర్ట్స్ కెరీర్‌కు కూడా ఇవి దోహదపడతాయని తెలిపారు.
గతంలో తాను హుడా చైర్మన్‌గా ఉన్న సమయంలో ఈ స్థలాన్ని పార్క్‌గా కాకుండా ప్లేగ్రౌండ్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయం తీసుకున్నామని గుర్తు చేశారు.ప్రస్తుతం గాయత్రి భవన్,డి.పి.ఎస్ గ్రౌండ్, వనస్థలిపురం ఫేజ్-4, శివాజీ గ్రౌండ్స్ వంటి ఐదు ప్లేగ్రౌండ్స్ అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.
వనస్థలిపురం,బి.ఎన్.రెడ్డి నగర్ ప్రాంతాల్లో ఉన్న పార్కులు మరియు ప్లేగ్రౌండ్స్ ఇతర ప్రాంతాల్లో లేవని,యువత కోసం దూరదృష్టితో వీటిని అభివృద్ధి చేశామని తెలిపారు. ఇప్పుడు అదే ప్రదేశాల్లో శిక్షణ శిబిరాలు నిర్వహించడం ఆనందదాయకమని చెప్పారు.గత జీహెచ్ఎంసీ పరిధిలోని 24 నియోజకవర్గాల్లో 13 స్విమ్మింగ్ పూల్స్ ఉండగా, ఎల్బీనగర్ నియోజకవర్గంలోనే మూడు స్విమ్మింగ్ పూల్స్ ఉండడం గర్వకారణమని పేర్కొన్నారు. 8 సంవత్సరాల వయస్సు నుంచి 80 సంవత్సరాల వయస్సు వరకు ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేలా పార్కులు, ప్లేగ్రౌండ్స్ ఏర్పాటు చేశామని తెలిపారు.
నేటి యువతకు ఆడుకునే ప్రదేశాలు లేకపోవడంతో ప్లేగ్రౌండ్స్ నిర్మాణంపై ప్రత్యేక దృష్టి పెట్టామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.అనంతరం గతంలో పలు పోటిల్లో పాల్గొన్న పలువురు విద్యార్థి,విద్యార్థులకు అవార్డులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో హయత్‌నగర్ డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి,అధికారులు అశోక్, నాగేందర్,వనస్థలిపురం డివిజన్ మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు చింతల రవికుమార్,బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్ రెడ్డి,ఇతర నాయకులు,కోచ్‌లు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రపంచ మలేరియా దినోత్సవ ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ జగదీశ్వర్

### చించోడు పీ హెచ్ సి లో ర్యాలీ,హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు






**షాద్ నగర్,(ప్రజావినికిడి):**
ప్రపంచ మలేరియా దినోత్సవ సందర్భంగా షాద్ నగర్ డివిజన్ లోని చించోడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారి డాక్టర్ జగదీష్ జండా ఊపి మలేరియా అవగాహన ర్యాలీని ప్రారంభించారు.ఈ ర్యాలీని హెల్త్ ఎడ్యుకేటర్ జే.శ్రీనివాసులు ప్రపంచ మలేరియా దినోత్సవం స్లోగన్స్ చెప్పుతో ర్యాలీని
ముందుకు తీసుకెళ్లారు.

**మలేరియా నివారణ -మన కుటుంబ సంరక్షణ**

దోమ పుట్టరాదు,దోమ కుట్టరాదు
దోమతెర వాడండి,దోమకాటను నివారించండి
ప్రతి శుక్రవారం,డ్రైడే గా పాటిద్దాం

ర్యాలీ అనంతరం హెల్త్ ఎడ్యుకేటర్ జె.శ్రీనివాసులు అందరి ఆశలతో ఈ క్రింది విధంగా ప్రతిజ్ఞ చేయించారు.నేను మలేరియా వ్యాధి గురించి పూర్తి అవగాహన కలిగి ఉండి దాని తీవ్రత మరియు నివారణపై సమాజంలో అవగాహన కల్పిస్తానని,నా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి నీరు నిల్వ ఉండకుండా చేసి దోమల పెరుగుదలను అడ్డుకుంటానని, మలేరియా లక్షణాలపై అప్రమత్తంగా ఉండాలని అవగాహన కల్పిస్తానని,చికిత్స కంటే నివారణ మేలైన దాని సందేశాన్ని ఎక్కువమందికి చేరవేస్తానని,"ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్" లక్ష్యానికి అనుగుణంగా భారతదేశంలో మలేరియా నిర్మూలనకు నా వంతు కృషి చేస్తారని జె శ్రీనివాసులు హెల్త్ ఎడ్యుకేటర్ ప్రతిజ్ఞ చేయించారు.
తరువాత జె శ్రీనివాసులు అవగాహన సదస్సులో మాట్లాడుతూ మలేరియా వ్యాధి ప్లాస్మోడియం అనే పదాన జీవి అని,ఇది ఆడ అనాఫిలిస్ దోమ కొట్టడం ద్వారా మనిషికి రక్తం లోకి చేరుతుందని చెప్పారు. మలేరియా భారతదేశంలో రెండు రకాలు కనిపిస్తాయని 1). ప్లాస్మోడియం వైవాక్స్ 2). ప్లాస్మోడియం పాలసీపీరం అని తెలియజేశారు.మలేరియా వ్యాధి,మలేరియా ఉన్న వ్యక్తిని కుట్టిన దోమ ఆరోగ్యంగా ఉన్న వ్యక్తిని కుడితే పరాన్న జీవి రక్తంలోకి వెళ్లి కాలేయంలో, తర్వాత ఎర్ర రక్తకణాలో పెరిగి వ్యాధి వ్యాపిస్తుందని చెప్పారు.
మలేరియా వ్యాధి లక్షణాలుచలితో కూడిన తీవ్రమైన జ్వరం,జ్వరం వచ్చిపోతూ ఉంటుంది. విపరీతమైన చెమటలు,తీవ్రమైన తలనొప్పి,ఒళ్ళు నొప్పులు, వాంతులు,వికారం,నీరసం,ఆకలి లేకపోవడం ఒంటి లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు.

**మలేరియా చికిత్స**

డాక్టర్ సలహాతో మలేరియా వ్యాధికి క్లోరోకిన్ మాత్రలు వాడాలి అని,మలేరియా పాజిటివ్ వచ్చిన ప్రీ మాక్విన్ మాత్రలు వాడాలని జె శ్రీనివాసులు చెప్పారు.
**నివారణ** :సాయంత్రం 6 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు దోమతెరలు వాడాలని,ఇంటి చుట్టూ నీళ్లు నిలువ నియకూడదు అని, దోమలు కుట్టకుండా ఫుల్ హాండ్స్ బట్టలు వేసుకోవాలని, దోమల నివారణ క్రీమ్,కాయిల్స్ వాడాలని,దోమలు ఎక్కువగా ఉన్న ఏరియాలో డిడిటి మేలాజియన్ స్ప్రే చేయాలని జె.శ్రీనివాస్ హెల్త్ ఎడ్యుకేటర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి వైద్య అధికారులు డాక్టర్ జగదీష్,డాక్టర్ సాదిక్,డాక్టర్ దినేష్,డాక్టర్ సంధ్య,హెల్త్ ఎడ్యుకేటర్ జే.శ్రీనివాసులు,హెల్త్ సూపర్వైజర్లు శ్రీరామ,స్టాఫ్ నర్స్ వినీత,ఏఎన్ఎంలు జానకి,లలిత, మధువాణి,కాంటిజెంట్ వర్కర్లు,శ్రీనివాసులు,మణెమ్మ ఆశలు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక









# దాడులు చేసిన ఆగని రేషన్ బియ్యం దందా..

- సిద్దిపేట జిల్లాలో రెచ్చిపోతున్న రేషన్ బియ్యం మాఫియా..
- అధికారులు దాడులు చేసినా మళ్లీ రెండు రోజుల్లో దందా షురూ..
- సుమారు 500 కింటల రేషన్ బియ్యం స్వాధీనం..
- దాడులు జరుగుతాయని మాఫియాకు ముందుగానే సమాచారం ఇస్తున్న కొంతమంది అవినీతి అధికారులు..





**హైదరాబాద్, (ప్రజావినికిడి):** తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వం పేదల ఆకలి కోసం మొదలుపెట్టిన సన్న బియ్యం పథకం ఇప్పుడు అక్రమార్కులకు అక్రమార్కులకు సంపదగా మారింది దీనిపై పలు దినపత్రికలో వస్తున్న వరుస కథనాలతో విజిలెన్స్, ఎంఫోర్స్మెంట్ టాస్క్ ఫోర్స్ (సివిల్ సప్లై) అధికారులు వరుస దాడులు చేయడంతో క్వింటాళ్లకొద్దీ బియ్యం దొరకడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది.(టీం లు 5 ఉన్న కేవలం టీం 2 అధికారులే అవినీతి అక్రమాలపై ఉక్కు పాదం మోపుతూ నిత్యం దాడులు చేయడం చూస్తుంటే మిగతా టీం ల అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు, అందులో అంతర్యం ఏమిటో అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.5 టీముల అధికారులు తెలంగాణ వ్యాప్తంగా అక్రమ రేషన్ బియ్యం వ్యాపారం నిర్వహించే గోదాములు రైస్ మిల్లులపై దాడులు చేస్తే ప్రభుత్వానికి కోట్లలో లాభం ఉంటుందని, పేదవాడి బియ్యానికి రక్షణ ఏర్పడుతుందని తెలిసి కూడా దాడులు చేయకపోవడం ఎందుకు?

సిద్దిపేట జిల్లాలో అక్రమ రేషన్ బియ్యం దందా మరింత పెరుగుతూ అధికార యంత్రాంగానికే సవాల్‌గా మారుతోంది. రాయపోలు మండలంలోని రామారం గ్రామం కేంద్రంగా ఈ అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతుండగా, దాన్ని అడ్డుకునేందుకు టాస్క్‌ఫోర్స్, విజిలెన్స్ అధికారులు తరచూ దాడులు నిర్వహిస్తున్నప్పటికీ పరిస్థితిలో మాత్రం పెద్ద మార్పు కనిపించడం లేదు.

తాజాగా అందిన పక్కా సమాచారంతో అధికారులు భారీ స్థాయిలో దాడులు నిర్వహించారు.ఈ దాడుల్లో శ్రీ సాయి మహదేవ రైస్ ఇండస్ట్రీస్ పేరుతో రత్నాకర్ యజమాని నిర్వహిస్తున్న గోదాంలో దాదాపు 500 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. విజిలెన్స్ ఇన్ఫోసిమెంట్ టాస్క్‌ఫోర్స్(టీం 2) డీఎస్పీ వెంకటేశం ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆపరేషన్‌లో అక్రమంగా నిల్వ చేసిన బియ్యం గోదాములను గుర్తించి సీజ్ చేశారు.అయితే గతంలో కూడా ఇదే నిర్వాహకుడు రత్నాకర్ నిర్వహిస్తున్న గోదాంలో ఇలానే భారీగా బియ్యం పట్టుబడినా,ఈ దందాకు ప్రధాన కారకుడు రత్నాకర్ వ్యవహారంలో ఎలాంటి మార్పు కనిపించకపోవడం గమనార్హం.

రత్నాకర్‌పై గతంలో కూడా కేసులు నమోదైనప్పటికీ, అవి అతనిని నిలువరించలేకపోయినట్టు స్థానికులు పేర్కొంటున్నారు. తెలంగాణ వ్యాప్తంగా కేసులు పెరుగుతున్నా, రేషన్ బియ్యం మాఫియా నిర్వాహకులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ తమ అక్రమ కార్యకలాపాలను యదేచ్చగా కొనసాగిస్తున్నారు. ఇంత దర్జాగా అక్రమ దందాలు జరగడం వెనక ప్రభుత్వ శాఖలలో లోపాలున్నాయా.? లేక కొంతమంది అధికారులు మాఫియాతో చేతులు కలిపి పట్టించుకోవడం లేదు,అనే అనుమానాలకు తావిస్తోంది.

దాడుల సమయంలో అక్కడికి జిల్లా సివిల్ సప్లై అధికారిణి(డిసీ ఎస్ఓ) తనుజ రాకపోవడం పై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.గోదాముల్లో గోనె సంచులు పెద్ద ఎత్తున కనిపించినప్పటికీ, డిస్టిక్ మేనేజర్(డి ఎం) గోపికృష్ణ సైతం రాకపోవడం డిసిఎస్ఓ స్పందించకపోవడం మరిన్ని ప్రశ్నలను లేవనెత్తుతోంది. అధికారుల కనుసైగల్లోనే ఈ వ్యవహారం జరుగుతోందా.? కొంతమంది అధికారుల నిర్లక్ష్యమా.? లేక మాఫియాకు సహకారం ఉందా.? అనే కోణంలో విచారణ జరగాల్సిన అవసరం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

ఇక స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోనే ఈ అక్రమ రవాణా సాగుతుండటం కూడా ఆశ్చర్యానికి గురిచేస్తోంది. పోలీసులకు సమాచారం లేకపోవడం సాధ్యమా.? లేక తెలిసినా చర్యలు తీసుకోవడంలో అంతర్యమేమిటో.? అక్రమ రేషన్ బియ్యం గోదాములపై దాడులు జరుగుతాయని ముందస్తు సమాచారం కొంతమంది పోలీసు అధికారులు, సివిల్ సప్లై అధికారులు నిర్వాహకులకు ముందుగానే ఇస్తున్నారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

ఈ నేపథ్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్ తక్షణమే జోక్యం చేసుకుని కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ముఖ్యంగా పునరావృతంగా ఈ నేరాల్లో పాల్గొంటున్న వారిపై పీడీ యాక్ట్ నమోదు చేయాలని అధికార వర్గాల నుంచే సూచనలు వినిపిస్తున్నాయి. మొత్తానికి, సిద్దిపేట జిల్లాలో అక్రమ రేషన్ బియ్యం దందా ఏ మాత్రం ఆగకపోవడం, కొంతమంది అధికారులు సహకరించడం దానికి కారణమైన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోకపోవడం ప్రజల్లో ఆగ్రహాన్ని రేకెత్తిస్తోంది.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి,ఈ మాఫియాపై కఠినంగా వ్యవహరించకపోతే,కాంగ్రెస్ ప్రభుత్వానికి నష్టం వాటిల్లడంతో పాటు,పేదల ఆహార హక్కులు కూడా దెబ్బతింటాయనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ దాడులలో సివిల్ సప్లై విజిలెన్స్ సిఐ పాండరి,ఎస్సై సాంబశివరావు, ఏసిఎస్ఓ సాయి రవి,డిప్యూటీ తాసిల్దార్ రాజిరెడ్డి, అధికారి నాగరాజు,టెక్నికల్ అసిస్టెంట్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బిఎల్ వోలు ఇంటింటికీ వెళ్ళి ఓటర్ల వివరాలు సేకరించి త్వరితగతిన మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయాలి

### బిఎల్ వో లను ఆదేశించిన తెలంగాణ అడిషనల్ సీఈవో వాసం వెంకటేశ్వర్ రెడ్డి

**బిఎల్ వో సూపర్వైజర్లు బిఎల్ వో లతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన అడిషనల్ సీఈవో -సమావేశంలో ఆర్డీవో సరిత తహసీల్దారులు**





**షాద్ నగర్,(ప్రజావినికిడి):** 2026 ఏప్రిల్ 25వ తేదీ,ఉదయం 11 గంటలకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా తెలంగాణ అడిషనల్ సీఈవో శ్రీ వాసం వెంకటేశ్వర్ రెడ్డి తెలంగాణ 84- షాద్ నగర్ అసెంబ్లీ నియోజక వర్గానికి సంబంధించి స్థానిక ఫరూక్ నగర్ ఎంపీడీవో కార్యాలయంలోని మీటింగ్ హాల్ లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ ప్రత్యేక సమావేశంలో ఆర్డిఓ సరితతో పాటు, తహసిల్దార్లు అలాగే 7గురు సహాయ ఎన్నికల సమోదు అధికారులు (ఏ ఈ ఆర్ ఓ), 26 గురు బిఎల్ వో సూపర్వైజర్లు,

బి ఎల్ వో లు పాల్గొన్నారు.ఈ సమీక్షా సమావేశంలో అడిషనల్ సీఈఓ మాట్లాడుతూ,2025 ఓటరు జాబితాలోని అర్హులైన ఓటరులందరినీ 2002 ఓటరు జాబితాతో అనుసంధానించాలని సూచించాడు. పట్టణ ప్రాంత నియోజక వర్గాలలో మ్యాపింగ్ ప్రక్రియ చాలా నెమ్మదిగా జరుగుతుందని,

బిఎల్ వో లు అందరూ ఇంటింటికీ వెళ్ళి ఓటర్ల వివరాలు సేకరించి త్వరితగతిన మ్యాపింగ్ ప్రక్రియను వారం రోజుల్లో పూర్తి చేయాలని అందరిని ఆదేశించారు.మ్యాపింగ్ ప్రక్రియలో భాగంగా వివిధ రాజకీయ పార్టీలకు చెందిన బి ఎల్ ఏ ల సహాయం తీసుకోవాలని, రెసిడెన్షియల్ కాలనీ వాసులతో సమావేశాలు నిర్వహించి అందరినీ మ్యాపింగ్ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఓటర్లందరూ కూడా సహకరించి (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా అందరూ మ్యాపింగ్ చేయించుకోవాలని కోరాడు.ఈ సమావేశంలో తెలంగాణ ఆడిషనల్ సీఈవో వాసం వెంకటేశ్వర్ రెడ్డి,ఆర్డీవో ఎన్ ఆర్ సరిత,ఈఆర్వో,తహసిల్దారులు, మున్సిపల్ కమిషనర్ మరియు బీ ఎల్ వో సూపర్వైజర్లు పలువురు బిఎల్ వోలు పాల్గొన్నారు.

## ఎలుకగూడెం సర్పంచ్ బందెయ్యపై దాడి ఈదమ్మ జాతరలో ఉద్రిక్తత

**షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖానలో పరామర్శించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ం**

**నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్**



**షాద్ నగర్,(ప్రజావినికిడి):**రంగారెడ్డి జిల్లా చౌదరిగూడ మండలం ఎలుకగూడెం గ్రామ సర్పంచ్ బందెయ్యపై జరిగిన దాడి స్థానికంగా ఉద్రిక్తతకు దారి తీసింది.ఈదమ్మ దేవత జాతర సందర్భంగా జరిగిన ఈ ఘటనలో అదే గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు చాకులు,రాళ్లతో దాడి చేసినట్లు సమాచారం.

గాయపడిన సర్పంచ్ బందెయ్యను షాద్‌నగర్ ప్రభుత్వ దవాఖానలో చికిత్స అందిస్తున్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దవాఖానకు చేరుకుని బాధితుడిని పరామర్శించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ,ప్రజలతో మమేకమై సేవలు చేస్తున్న ప్రజాప్రతినిధిపై ఇలాంటి దాడులు జరగడం దురదృష్టకరమని అన్నారు.నిందితులపై కఠిన చర్యలు తీసుకుని ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా పోలీసు యంత్రాంగం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.గతంలో కూడా బందెయ్యపై దాడులు జరిగినట్లు గుర్తుజూ చేశారు.జాతర ఏర్పాట్లను స్వయంగా చూసుకుంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తున్న సమయంలో ఈ దాడి జరగడం బాధాకరమని ఆయన తెలిపారు.ఈ పరామర్శ కార్యక్రమంలో షాద్‌నగర్ మార్కెట్ వైస్ చైర్మన్ బాబార్ అలీ ఖాన్,రఘునాయక్ ముబారక్, శ్రీను నాయక్,ఖదీర్ మహబూబ్ ముబారక్ అలీ ఖాన్, సీతారాం,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చా పర్యవేక్షణ సహ-కన్వీనర్‌గా చంద్రశేఖర్..



నాగోల్,(ప్రజావినికిడి):
తెలంగాణ భారతీయ జనతా పార్టీ,కిసాన్ మోర్చా రాష్ట్ర కమిటీ పర్యటన అదేవిదంగా పర్యవేక్షణ సహ-కన్వీనర్‌గా నియమితులైన యెల్లపంతులు చంద్రశేఖర్ కునాగోల్ డివిజన్ బిజెపి కార్యకర్తలుఅభినందనల శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త బాధ్యతలో మీరు గొప్ప విజయం సాధించాలని ఆకాంక్షిస్తున్నాము. అని మీ నాయకత్వం అంకితభావం రాష్ట్రవ్యాప్తంగా రైతుల అభివృద్ధికి, సాధికారతకు గణనీయంగా దోహదపడాలని ఆశిస్తున్నాము అని భాజపా నాయకులు కార్యకర్తలు కోరారు.

## పరీక్షల్లో ఫెయిల్ అవుతానన్న భయం

### విద్యార్థిని ఆత్మహత్య

**మెదక్, ఏప్రిల్25 (ప్రజావినికిడి):**
పదో తరగతి పరీక్షల్లో ఫెయిల్ అవుతానేమో అన్న భయంతో విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. మెదక్ జిల్లా కొత్తపల్లి తండాలో ఈ విషాద ఘటన జరిగింది.వివరాల్లోకి వెళ్తే.. కొత్తపల్లి తండాకు చెందిన బానోత్ సాయిప్రియ (16) స్థానిక జడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి చదువుతోంది. ఈ ఏడాది జరిగిన పరీక్షలకు హాజరైంది. అయితే పరీక్షలు అయిపోయినప్పటి నుంచి ఫెయిల్ అవుతానేమో అని సాయిప్రియకు భయం పట్టుకుంది. దీంతో పరీక్షల అనంతరం దిగులుగా ఉండేది. ఇది గమనించి తల్లి ఆమెకు ధైర్యం చెప్పింది. ఫెయిల్ అయిన ఫర్వాలేదని చెప్పింది. అయినప్పటికీ సాయిప్రియ టెన్షన్ పడుతూనే ఉంది. ఈ క్రమంలోనే శుక్రవారం కుటుంబసభ్యులు ఎవరూ ఇంట్లో లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరేసుకుంది. ఇది గమనించిన సాయిప్రియ సోదరుడు తల్లికి చెప్పాడు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు.
------

## ఎపిఎస్ ఆర్టీసికి జాతీయ అవార్డు

### సాంకేతిక వినియోగంలో విశిష్ట గుర్తింపు

**విజయవాడ, ఏప్రిల్25 (ప్రజావినికిడి):**




ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థకు మరో జాతీయ అవార్డ్ లభించింది. సాంకేతిక వినియోగంలో విశిష్ట ప్రతిభకు గుర్తింపుగా పీఎస్ఈ టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్-2026 పురస్కారం దక్కింది. మెరుగైన ప్రజా రవాణా సహా డిజిటల్ సేవల్లో ఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నందుకు గానూ ఈ అరుదైన గౌరవం పొందింది ఏపీఎస్ఆర్టీసీ. హైదరాబాద్‌లో జరిగిన ఇండియా పీఎస్ఈ సమ్మిట్‌లో ఈ అవార్డును సొంతం చేసుకుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా సాంకేతికతను వినియోగిస్తూ, ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తున్నందుకు ఈ జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ఈ అవార్డు సాధనలో కీలక పాత్ర పోషించిన ఏపీఎస్ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమల రావు సహా ఇతర అధికారులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందించారు. ఏపీఎస్ఆర్టీసీ ఇప్పటికే డిజిటల్ టికెటింగ్, కార్గో సేవల్లో జాతీయ స్థాయి గుర్తింపు పొందింది. ఇది ఆర్టీసీ కీర్తి కిరీటంలో మరో కలికితురాయి అని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ÷ూగా.. ఈ ఏడాది జనవరి 16న గవర్నెన్స్ నౌ - 6వ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ సమ్మిట్ అండ్ అవార్డ్స్ ప్రదానోత్సవంలోనూ జాతీయ పురస్కారం పొందింది ఏపీఎస్ఆర్టీసీ. రాష్ట్ర వ్యాప్తంగా బస్టాండ్లలో ఆటోమేటిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్‌ను విజయవంతంగా అమలు చేయడం ద్వారా ప్రయాణికులకు డిజిటల్ సేవలను అందించినందుకు గానూ అవార్డ్ దక్కింది. ఢిల్లీలో నాడు జరిగిన కార్యక్రమంలో ఏపీఎస్ఆర్టీసీ చీఫ్ ఇంజినీర్(ఐటీ) వై.శ్రీనివాసరావు పురస్కారాన్ని అందుకున్నారు.
-----

## పెట్రో కొరతపై సిఎం అత్యవసర సమీక్ష

### తక్షణం సమస్యను పరిష్కరించాలని ఆదేశం

### పెట్రో డీలర్లతో మాట్లాడిన అధికారులు

**అమరావతి ఏప్రిల్25 (ప్రజావినికిడి):** రాష్ట్రంలో ఇంధన కొరతతో పలు చోట్ల పెట్రోల్ బంకుల మూసివేత అంశంపై అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శనివారం సమీక్ష నిర్వహించారు. పలు జిల్లాల్లో పరిస్థితులు, వాహనదారులు, రైతుల ఇబ్బందులపై అధికారులతో సీఎం మాట్లాడారు. సమస్య పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని సీఎస్ సాయిప్రసాద్, పౌరసరఫరాల శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. జిల్లాల కలెక్టర్లతో సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బంది రాకుండా చూడాలని ఆదేశించారు. పెట్రోల్ బంకుల యజమానులు, ఆయిల్ కంపెనీలతో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. సీఎం ఆదేశాలతో వెంటనే స్పందించిన అధికారులు.. ఇంధన సరఫరాపై పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్‌తో ఫోన్‌లో చర్చలు జరిపారు. తక్షణం స్టాక్ లేని బంకుల వివరాలు అందించాలని అధికారులు ఆదేశించారు. దీంతో జిల్లాల అధ్యక్షులకు రాష్ట్ర డీలర్ల అసోసియేషన్ సమాచారం పంపించింది. స్టాక్ సమస్య ఉంటే తక్షణం టోల్‌ఫ్రీ నం.1967కు కాల్ చేయాలని పౌరసరఫరాలశాఖ కమిషనర్ సూచించారు. టోల్‌ఫ్రీకి ఫోన్ చేసి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. గత ఏప్రిల్ కంటే పదిశాతం అదనపు సరఫరాకు ఆయిల్ కంపెనీలు అంగీకారం తెలిపాయి. పెట్రోల్ డీలర్ల నుంచి ఏపీఎఫ్‌పీటీ అధ్యక్షుడు రావి గోపాలకృష్ణ వివరాలు సేకరిస్తున్నారు. ఆయిల్ కంపెనీల సరఫరా తీరుపై క్షేత్రస్థాయి నివేదిక సమర్పణకు చర్యలు చేపట్టారు. పౌరసరఫరాలశాఖ కమిషనర్‌కు నివేదిక సమర్పించేందుకు అసోసియేషన్ ప్రతినిధులు కసరత్తు చేస్తున్నారు.

## మహిళ విద్యా,ఉపాధిపై ప్రభుత్వం దృష్టి

### లాభదాయక వ్యాపారాలపై దృష్టి సారించాలి

### టీనేజ్ బాలికల కోసం స్నేహా సమ్మర్ ప్రోగ్రామ్ -మంత్రి సీతక్క వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్25 (ప్రజావినికిడి):**
మహిళల విద్య, ఉపాధిపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి క్రమశిక్షణ, లాభదాయక వ్యాపారాలపై దృష్టి పెట్టాలని సూచించారు. టీనేజ్ బాలికల కోసం స్నేహా సమ్మర్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. లైఫ్ స్కిల్స్, భద్రత, సైకిల్ ట్రైనింగ్ కార్యక్రమాలు చేపడుతామని.. ఈ కార్యక్రమాలను బాలికలంతా సద్వినియోగం చేసుకోవాలని మంత్రి సీతక్క దిశానిర్దేశర చేశారు. త్వరలో మహిళా సంఘ సభ్యుల ఎడ్యుకేషన్ ప్రొఫైల్ ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. మహిళల విద్యార్హతలను గుర్తించి ఉన్నత విద్య అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. శనివారం బీఆర్‌కే భవన్‌లో సెర్ఫ్ డైరెక్టర్లు, జిల్లా మహిళా సమాఖ్య అధ్యక్షులతో మంత్రి సీతక్క సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళా సంఘ భవనాల నిర్మాణం, 'అమ్మకు అక్షరమాల', సెర్ఫ్ కార్యక్రమాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. ప్రతి మహిళా అక్షరాస్యురాలిగా ఉండటమే తమ ప్రభుత్వ లక్ష్మని మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. 5,239 గ్రామాల్లో మహిళా భవనాల నిర్మాణ పనులు ఊపందుకున్నాయని వెల్లడించారు. ఇప్పటికే కొన్ని వీఓ భవనాలు పూర్తి అయ్యాయని తెలిపారు. ఈ పనులను వేగవంతం చేస్తున్న అధికారులకు అభినందనలు తెలిపారు. వచ్చే ఏడాది మరో 5,000 వీఓ భవనాలను నిర్మిస్తామని చెప్పుకొచ్చారు. 'అమ్మకు అక్షరమాల' ద్వారా ఇప్పటివరకు 6.5 లక్షల మహిళలకు అక్షరజ్ఞానం కల్పించామని వెల్లడించారు. త్వరలో మరో 6.5 లక్షల మహిళలకు గ్రామాల్లోనే విద్యాబోధన కల్పిస్తామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. మహిళా సంఘాలు.. బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతల నిరోధంలో ముందుండాలని పిలుపునిచ్చారు.

# నిర్దేశిత కాలవ్యవధిలో తమ స్వీయ గణన ప్రక్రియను పూర్తి చేయాలి.



రంగారెడ్డి కలెక్టర్ సి.నారాయణ రెడ్డి

**రంగారెడ్డి,(ప్రజావినికిడి):**
భారత ప్రభుత్వం ఆధ్వర్యంలో పని చేస్తున్న రిజిస్ట్రార్ జనరల్ & సెన్సస్ కమిషనర్ కార్యాలయం వారు ÷ూా జనగణన2027లో భాగంగా స్వీయ గణన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ వినూత్న కార్యక్రమం ద్వారా పౌరులు తమ జనగణన వివరాలను ప్రత్యేకంగా రూపొందించిన ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యం కల్పించబడింది. ఈ విధానం ద్వారా గణనలో ఖచ్చితత్వం పెరగడం మాత్రమే కాకుండా, మానవీయ తప్పిదాలను తగ్గించడం కూడా సాధ్యమవుతుంది.

స్వీయ గణన సౌకర్యం 26.04.2026 నుండి 10.05.2026 వరకు అందుబాటులో ఉంటుంది. ఈ నేపథ్యంలో, జిల్లాలో స్వీయ గణన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి సమగ్ర జిల్లా స్వీయ గణన ప్రణాళికను రూపొందించబడింది. ఈ ప్రణాళిక ప్రకారం ప్రతి గ్రామం,వార్డు పట్టణ ప్రాంతాల్లో కార్యాచరణలు చేపట్టబడతాయి.

జిల్లా పరిపాలన పౌరులకు సౌలభ్యం కల్పించేందుకు విభిన్న చర్యలను చేపట్టింది. గ్రామ సచివాలయాలు, వార్డు కార్యాలయాలు, మీ సేవా కేంద్రాలు మరియు ఇతర ప్రజా సేవా కేంద్రాలలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. డిజిటల్ పరిజ్ఞానం లేని పౌరులకు సహాయం అందించేందుకు ప్రత్యేక సిబ్బందిని నియమించడం జరిగింది. అదేవిధంగా, సామాజిక మాధ్యమాలు, పత్రికలు, టెలివిజన్ ఇతర ప్రచార మాధ్యమాల ద్వారా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

జిల్లా కలెక్టర్ జిల్లా ప్రజలందరికీ విజ్ఞప్తి చేస్తూ,ఈ స్వీయ గణన కార్యక్రమంలో చురుకుగా పాల్గొని, తమ కుటుంబ వివరాలను ఖచ్చితంగా నమోదు చేయాలని కోరుతున్నారు. సరైన సమాచారం నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి ప్రజల అవసరాలు, అభివృద్ధి ప్రణాళికలు రూపొందించడంలో ఎంతో ఉపయోగపడుతుంది.

అలాగే,అన్ని జనగణన అధికారులు,జిల్లా అధికారులు, డివిజన్ అలాగే మండల స్థాయి అధికారులు స్వీయ గణన మార్గదర్శకాలను కచ్చితంగా అమలు చేసి, ప్రజలలో విస్తృత ప్రచారం నిర్వహించి,గరిష్ట స్థాయిలో పాల్గొనడం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### (స్వీయ లెక్కింపు) ఎలా చేసుకోవాలి?

Self Enumeration అంటే జనగణన (జవఅంబం) సమయంలో వ్యక్తులు తమ వివరాలను తాము ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడం. ఇది సమయం ఆదా చేయడంతో పాటు ఖచ్చితమైన సమాచారం ఇవ్వడానికి చాలా ఉపయోగపడుతుంది.

Self Enumeration చేయడానికి స్టెప్స్:
1. అధికారిక వెబ్‌సైట్‌కి వెళ్లండి (https://se.census.gov.in)
ముందుగా జనగణన అధికారిక వెబ్‌సైట్‌కి వెళ్లాలి. (భారత ప్రభుత్వ Census పోర్టల్)
కొత్త యూజర్‌గా రిజిస్టర్ అవ్వండి
మీ మొబైల్ నంబర్, ఈమెయిల్ ×ణ ఇవ్వాలి
1.OTP ద్వారా వెరిఫికేషన్ పూర్తి చేయాలి
2.ఒక యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సెట్ చేసుకోవాలి
3.లాగిన్ అవ్వండి
రిజిస్ట్రేషన్ పూర్తయ్యాక,మీ క్రెడెన్షియల్స్‌తో లాగిన్ అవ్వాలి.
4.కుటుంబ వివరాలు నమోదు చేయండి
ఇంటి అడ్రస్ కుటుంబ సభ్యుల సంఖ్య
ఇంటి రకం, సౌకర్యాలు (నీరు, విద్యుత్ మొదలైనవి)
5.వ్యక్తిగత వివరాలు నమోదు చేయండి
ప్రతి సభ్యుడి కోసం:
పేరు,వయస్సు, లింగం
విద్య,ఉద్యోగం వివాహ స్థితి
భాష, మతం (అవసరమైతే)
6.వివరాలు చెక్ చేసి సబ్మిట్ చేయండి
ఎంటర్ చేసిన సమాచారాన్ని ఒకసారి చెక్ చేసి, ఫైనల్‌గా సబ్మిట్ చేయాలి.
7. రిఫరెన్స్ నంబర్ సేవ్ చేసుకోండి
సబ్మిట్ చేసిన తర్వాత ఒక acknowledgment/Reference ID వస్తుంది. దీన్ని భవిష్యత్తులో ఉపయోగించుకోవచ్చు.
ముఖ్యమైన సూచనలు:
తప్పు సమాచారం ఇవ్వకూడదు
ఒకసారి సబ్మిట్ చేసిన తర్వాత మార్పులు చేయడం కష్టం కావచ్చు.సురక్షితమైన నెట్‌వర్క్ ఉపయోగించాలి.

# అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం

**ఎన్నికల హామీలు నెరవేర్చే దిశగా అడుగులు వేస్తున్నాం**

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి**

**27 న రెవెన్యూ,హౌసింగ్ అంశాలపై మంత్రి సమీక్షలు**

**ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లా సమావేశాలు**



**హైదరాబాద్, ఏప్రిల్25 (ప్రజావినికిడి)::** బీఆర్ఎస్ పాలనలో అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టులను పూర్తి చేస్తూ ముందుకు వెళ్తున్నామని రెవెన్యూ మంత్రి పొంగులేటి తెలిపారు. గత ప్రభుత్వం ప్రారంభించిన పథకాలతో పాటు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూడా ప్రజా ప్రభుత్వం నెరవేరుస్తుందని ఆయన స్పష్టం చేశారు. ప్రతిపక్షం చేస్తున్న అసత్య ఆరోపణలను లెక్కచేయకుండా, పేదవాడే ఎజెండాగా ప్రభుత్వం పనిచేస్తుందని అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని వివరించారు. భూములకు సంబంధించిన సమస్యలపై కూడా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని పొంగులేటి తెలిపారు. వచ్చే 50 రోజుల్లో సాదాబైనామా అంశాల్లో న్యాయమైన సమస్యలు ఉంటే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు న్యాయం చేయడమే ప్రభుత్వ ఉద్దేశమని, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తూ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తామని మంత్రి పొంగులేటి వ్యాఖ్యానించారు. ఇదిలావుంటే ఇందిరమ్మ ఇళ్లు, రెవెన్యూ అంశాలపై రాష్ట్ర రెవెన్యూ, హసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోమవారం నుండి క్షేత్రస్థాయి సమీక్షలకు శ్రీకారం చుట్టనున్నారు. ఈ మేరకు హిమాయత్‌నగర్ లోని హౌసింగ్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం ఉదయం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మధ్యాహ్నం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజా ప్రతినిధులు, కలెక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సంబంధించి ఇటువంటి సమావేశాలను దశలవారీగా నిర్వహించనున్నారు. రాష్ట్రంలో తొలి విడతగా మూడున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్ల మంజూరు. సుమారు లక్షకు పైగా ఇళ్ళు గృహ ప్రవేశాలకు సిద్ధమైన నేపథ్యంలో మంత్రి గారు నిర్వహించే ఈ సమావేశం ప్రాధాన్యతను సంతరించుకుంది. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పూర్తి, కేటాయింపు, మౌలిక వసతుల కల్పన వంటి విషయాలను కూడా చర్చించనున్నారు. అంతేగాక త్వరలో రెండవ విడత ఇళ్ల మంజూరుకు సంబంధించి కూడా ఈ సమావేశంలో చర్చించే అవకాశాలు ఉన్నాయి. అదేవిధంగా భూ వివాదాలు, పట్టాదారు పాస్ పుస్తకాల జారీ,తాజాగా అమలు చేస్తున్న భూధార్ , సర్వేమ్యాప్‌ల వంటి కీలక రెవెన్యూ అంశాలపై జిల్లా అధికారులతో మంత్రి చర్చించనున్నారు. ఈ సమావేశంలో ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు పాల్గొంటారు. అలాగే జిల్లా కలెక్టర్లు, అడిషనల్ కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా హౌసింగ్ అధికారులు పాల్గొననున్నారు.

# ముంబైలో చంద్రబాబుకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు ప్రదానం

**ముంబైలో చంద్రబాబుకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు**

**ప్రతిష్ఠాత్మక పురస్కారాన్ని ప్రదానం చేసిన ఎకనమిక్ టైమ్స్**

**పేదరిక నిర్మూలనకు÷ా4 పథకం ఒక గేమ్ ఛేంజర్ అన్న సీఎం**

**విజన్ 2020 ఫలితమే హైదరాబాద్ అభివృద్ధి అని వెల్లడి**

**టెక్నాలజీని అందిపుచ్చుకుని ముందుకు సాగాలని పిలుపు**



**ఏప్రిల్25 (ప్రజావినికిడి):**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతిష్ఠాత్మక పురస్కారం అందుకున్నారు. ప్రముఖ మీడియా సంస్థ ఎకనమిక్ టైమ్స్ ముంబైలో నిర్వహించిన ఎక్సలెన్స్ అవార్డుల కార్యక్రమంలో ఆయనకు 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్' అవార్డును ప్రదానం చేశారు. పాలనా సంస్కరణలకు చేసిన కృషికి గుర్తింపుగా ఆయన ఈ గౌరవాన్ని పొందారు.
అవార్డు స్వీకరించిన అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ, టెక్నాలజీని అందిపుచ్చుకుని అభివృద్ధిలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. "పేదరిక నిర్మూలన కోసం మేం తీసుకొచ్చిన పీ4 పథకం ఒక గేమ్ ఛేంజర్. ఈ పథకం ద్వారా లక్ష మంది మార్గదర్శకులు, 10 లక్షల మందిని దత్తత తీసుకున్నారు. సమాజంలో లింగ సమానత్వం, మహిళా సాధికారత కూడా ఎంతో ముఖ్యం" అని ఆయన వివరించారు. తాను సంస్కరణలకు ముందు, ఆ తర్వాత దేశ పరిస్థితిని క్షుణ్ణంగా అధ్యయనం చేశానని చంద్రబాబు తెలిపారు. "సంస్కరణలకు అనుగుణంగానే విజన్ 2020ని అమలు చేశాం. ఇప్పుడు హైదరాబాద్‌లో కనిపిస్తున్న అభివృద్ధి ఫలాలు దాని ఫలితమే. సాంకేతికతను ఉపయోగించుకుని అభివృద్ధి దిశగా ప్రయాణించాలి" అని ఆయన పేర్కొన్నారు

# పాంచజన్యం పూరించిన కవిత

**ఏప్రిల్25 (ప్రజావినికిడి):**
కల్వకుంట్ల కవిత..ఈ పేరు పెద్దగా పరిచయం అక్కర్లేదు. తెలంగాణలో కవిత అంటే బతుకమ్మ అన్న స్థాయిలో ప్రాచుర్యం పొందారు. తెలంగాణ సంస్కృతిని ప్రపంచవ్యాప్తంగా దివిటీ పట్టి వెలగించారు. తండ్రి కెసిఆర్ ఒడిలో రాజకీయ ఓనమాలు దిద్దుకున్న కవిత..ఇవాళ తండ్రి పార్టీని ధిక్కరించి.. తండ్రినే ఎదిరించి.. నిలదీసే స్థాయిలో..కొత్తగా పార్టీని ప్రకటించి పాంచజన్యం పూరించారు. ఒక్కరోజు తేడాలో పాత టిఆర్ఎస్ అవిర్భావ దినోత్సవం జరుగనుంది. దానికి రెండ్రోజుల ముందు కవిత తన పార్టీ కోసం ఎంచుకున్న తేదీ యాదృచ్ఛికం కాకపోయినా...ముహూర్త బలం ఉండేవుంటుంది. ఓ మహిళగా కవిత మహిళా లోకానికి బాగా తెలుసు. బతుకమ్మతో తెలంగాణ సంస్కృతిని ప్రపంచానికి చాటారు. తెలంగాణ ఉద్యమం లో మమేకం అయ్యారు. తెలంగాణ ఏర్పడితే అందరూ బాగుపడతారని నమ్మి అంతా కెసిఆర్ జెండా మోసారు. కానీ తెలంగాణ ఆగమయ్యింది. కెసిఆర్ కుటుంబం బాగుపడ్డది. అవినీతిలో ఆరితేరారు. లక్షల కోట్లు వెనకేసుకున్నారు. ఈ అవినీతి, తెలంగాణ ఆకాంక్షలను పక్కదారి పట్టించిన తీరుతోనే కెసిఆర్ పార్టీని ప్రజలు బొందపెట్టారు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చాక ఉన్న పేగుబంధం కూడా తెగిపోయింది. బిఆర్ఎస్ అవినీతిని ఎదరించిన రేవంత్ రెడ్డి కూడా ఇప్పుడు అదే దారిలో ప్రయాణిస్తున్నారు. రెండున్న రేళ్లు కావస్తున్నా..ఒక్కటంటే ఒక్క నిర్మాణాత్మక పని చేయలేదు. రేషన్ కార్డులు ఇచ్చాం..సన్న బియ్యం ఇచ్చాం..ఇదే పల్లవి. కానీ ప్రజల బాధ మరోలా ఉంది. ధాన్యం కొనడం లేదు. గిట్టుబాటు ధరలు రావడం లేదు. ఉద్యోగాలు దక్కడం లేదు. అవినీతి పెరిగింది. పైసా ఇవ్వనిదే ఫైలు కదలడం లేదు. కిందిస్థాయి నుంచి మంత్రుల వరకు అవినీతి అంటూ ఆరోపణలు గుప్పుమంటున్నాయి. పేదల ఇళ్లను కూల్చేస్తున్నారు. వెలుగమట్ల ఘటన ఒక్కటి చాలు..పేదలను ఎంతగా రాచి రంపాన పెట్టారో అర్థం చేసుకోవచ్చు. 50శాతం ఉన్న మహిళలు. 50 శాతం ఉన్న దళిత,గిరిజన, బహుజనులకు రాజ్యాధికారంలో చోటులేదు. ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో ...తెలంగాణ రాజకీయ యవనికపై కొత్త పార్టీ ఆవిర్భావం అన్నది ఒక అవసరం. ఆవశ్యకత కూడా ఉంది. ప్రజల పక్షాన పోరాడాల్సిన పార్టీ ఒకటి ఇప్పుడు తక్షణా వసరంగా ఉంది. ఎందుకంటే రాజకీయ పార్టీలన్నీ తమ సొంత ఎజెండాతో పనిచేస్తున్నాయి. సొంత వ్యవహారాల కోసం పనిచేస్తున్నాయి. అన్నింటికి మించి అవినీతి, ఆశ్రిత పక్షపాతంలో కూరుకుపోయాయి. కేంద్రంలో అధికారం లో ఉన్న బిజెపి కూడా తెలంగాణకు చేసిందేమీ లేదు. డబుల్ ఇంజిన్ సర్కార్ అంటూ ఊదరగొట్టుడే తప్ప నిలబడి తెలంగాణ పురోగతికి చేసిందేమీ లేదు. నిత్యం విమర్శలు తప్ప మరో ఎజెండా దానికి లేదు. అందుకే గత ఏడాదిగా ప్రజల్లో తిరుగుతూ..వారి సమస్యలను వింటూ..సమస్యలపై పోరాడుతూ వస్తున్న కల్వకుంట్ల కవిత నూతన రాజకీయ పార్టీని ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్ర సేన'గా నామకరణం చేశారు. గతంలో ఓమారు పార్టీ పెడతామని ప్రకటించిన సమయంలో పార్టీ పేరు గురించి అడిగితే ..అప్రయత్నంగానే టిఆర్ఎస్ పేరు కూడా ఖాళీగా ఉందన్నారు. అయితే అంతా టిఆర్ఎస్ పేరును ఓన్ చేసుకుంటుందని భావించారు. కానీ తెలివిగా టిఆర్ఎస్‌నే ప్రకటించినా..తెలంగాణ రాష్ట్రసేనగా ప్రకటించి



ఆశ్చర్య పరిచారు. ఇది ఓ రకంగా బిఆర్ఎస్ పార్టీకి షాక్ లాంటిదే. టిఆర్ఎస్ పార్టీని పునరుద్ధరించాలనుకున్న ఆ పార్టీకి ఇదో అశనిపాతం లాంటిదే .నిజానికి గత టిఆర్ఎస్‌లో ఉంటూ.. తెలంగాణ కోసం అనేక కష్టాలు పడి.. పిడికిలి బిగించి కొట్లాడామన్న కవిత మాటలు ముమ్మాటికీ నిజం. జాగృతి ద్వారా తెలంగాణ సాంస్కృతిక దీపాలను వెలిగించారు. తెలంగాణ ఉద్యమకారులకు తెలంగాణ జాగృతి వెలుగునిచ్చింది. తెలంగాణ సమాజానికి కాంతిరేఖగా మారింది. మరోసారి బతుకమ్మను ప్రపంచానికి పరిచయం చేసుకున్నామంటే అందులో కవితనే కనిపిస్తారు. నిజానికి తెలంగాణ తెచ్చుకుంటే దరిద్రం పోతుందన్న భావనలో ఉండి పోరాడిన వారంతా ఆగమయ్యారు. ఆ కలలు నిజం కాలేదు. బీఆర్ఎస్ రాష్ట్ర ప్రజల ఆర్తిని అర్థం చేసుకోలేకపోయింది. సామాజిక తెలంగాణ రథ చక్రం విరిగి ముక్కలైంది. కొత్త రాష్ట్రంలో జరగాల్సిన పనులు సరిగా జరగలేదు. తెలంగాణ వస్తే బానిస సంకెళ్లు పోతాయని భావించిన వారంతా భంగపడ్డారు. పోరాటంలో ముందున్న కోదండరామ్ లాంటి వారు బయటకు తోయబడ్డారు. ఆయనే మరో పార్టీ పెట్టాల్సి వచ్చింది. కానీ ప్రజల మద్దతుల లేకపోవడంతో ఆయన ఇప్పుడు ఉనికి కోసం పాకులాడుతున్నారు. కాంగ్రెస్ చేస్తున్న అక్రమాలను ప్రశ్నించే శక్తి కూడా లేకుండా పోయింది. తెచ్చుకున్న తెలంగాణలో రైతులకు బేడీలు పడ్డాయి.. లాఠీలు విరిగాయి. ఇసుక దందా వల్ల దళితులు దెబ్బలు తిన్నారు. ఫోన్లు ఎక్కడ వింటున్నారోనని భయం గుప్పిట్లో బతికారు. వ్యక్తిగత స్వేచ్ఛ లేదు. దారుణమైన నిఘా నీడలో తెలంగాణ అంతా బిక్కుబిక్కుమంటూ బతికింది. ఇవన్నీ కళ్లముందు కదలాడుతున్నాయి. బిఆర్ఎస్ పోయి కాంగ్రెస్ వచ్చినా మార్పు రాలేదు. మార్పు తెచ్చామని, స్వేచ్ఛను ఇచ్చామని ప్రకటించుకున్నా..అది సాకారంకాలేదు. సామాజిక తెలంగాణ అన్నది నినాదంగా మారింది. తెలంగాణలోని 3.5 కోట్ల మందికి అమ్మగా పరిణతి చెందాలనుకుంటున్న కవిత కష్టపడితే..ఆ పేరు సంపాదించుకోవచ్చు. కేవలం నినాదాల కోసం కాకుండా ప్రజలను అక్కున చేర్చుకునే అమ్మగా మారితే ప్రజలు బ్రహ్మరథం పడతారు. తెలంగాణ ప్రజలు నమ్మితే ప్రాణం ఇస్తారు. ఉద్యమకారులు పోరాడితేనే కొత్త రాష్ట్రం వచ్చింది. అది గుర్తించి కవిత అడుగుల వేయాల్సి ఉంటుంది. మాటలు చెప్పడం వేరు, అందుకు అనుగునంగా అడుగుల వేయడం వేరు. రాజకీయాల్లో చిరస్థాయిగా నిలవాలంటే నిబద్ధత ముఖ్యం. నిజాయితీ అవసరం. నిలబడే ధైర్యం కావాలి. ప్రజలను ఆకట్టుకునే ప్రసంగాలే కాదు..పనులు చేసే ధైర్యం కనిపించాలి. కవిత ప్రకటించిన ఐదు సూత్రాలను ఆచరణలో పెడితే అద్భుతాలు సాధించవచ్చు. అందుకు కావాల్సిందల్లా ప్రజల పక్షాన పోరాడడం. ఎన్నికలకు మరో రెండేళ్లు గడువు ఉంది. మహిళా రిజర్వేషన్లు కూడా వస్తున్నాయి. మహిళలను, బడుగు బలహీనవర్గాలను రాజ్యాధికారంలో భాగం చేసేలా ప్రణాళికలు రచిస్తే కవిత తప్పకుండా విజయం సాధిస్తారు. రాజకీయ పార్టీగా ముందు నిలబడతారు. అవినీతి లేకుండా సాగుతారన్న నమ్మకం కూడా ముఖ్యం. అందుకు వీరిందరినీ కలుపుకుని పోవడంతో పాటు, గుంటనక్కలను ఎదుర్కొనే చాణక్యం కూడా ముఖ్యం.

--------------

# పోలవరం ద్వారా గోదావరి జలాల తరలింపు

### ఉత్తరాంధ్రలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలు

### అనకాపల్లి పరిశ్రమలకు ఇదే ఆధారం

### మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడి

**కాకినాడ, ఏప్రిల్25 (ప్రజావినికిడి):**
ఉత్తరాంధ్రలో సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలు తీర్చడంలో గోదావరి జలాలు ఎంతో కీలకమని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తరలించేందుకు పోలవరం ఎడమ కాలువే ప్రధాన ఆధారమన్నారు. అనకాపల్లి కేంద్రంగా వస్తున్న భారీ పరిశ్రమలకు నీటి సమస్య లేకుండా గోదావరి జలాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కాకినాడ జిల్లా అన్నవరంలో పంపా ఆక్విడక్ట్ వద్ద పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులను మంత్రి నిమ్మల పరిశీలించారు. ఆరెంపూడి, గవరయ్య కోనేరు గ్రామాల దగ్గర హైవే క్రాసింగ్ వంతెనల నిర్మాణ పనులనూ మంత్రి నిమ్మల పర్యవేక్షించారు. అనంతరం తుని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో పోలవరం ఎల్ఎంసీ పనుల పురోగతిపై అధికారులు, ఏజెన్సీలతో సమీక్ష నిర్వహించారు. జూన్ నాటికి మొదటి దశ పనులు పూర్తి చేసి అనకాపల్లి వరకు గోదావరి జలాలు తరలించాలని సీఎం చంద్రబాబు ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.
నేషనల్ హైవేల క్రాసింగ్ దగ్గర వంతెనల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. పనులు ఆలస్యం చేస్తే ఉపేక్షించేది లేదని అధికారులు, ఏజెన్సీలను మంత్రి సున్నితంగా హెచ్చరించారు. ఉత్తరాంధ్రలో



సాగు, తాగు, పారిశ్రామిక అవసరాలకు గోదావరి జలాలు కీలకమన్నారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలు తరలించడానికి పోలవరం ఎడమ ప్రధాన కాలువే ఆధారమన్నారు. అనకాపల్లి కేంద్రంగా వస్తున్న భారీ పరిశ్రమలకు నీటి సమస్య లేకుండా ఈ నీటిని అందిస్తామన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో పోలవరం ఎడమ కాలువ కోసం ఒక్క రూపాయి ఖర్చు చేయలేదని మంత్రి నిమ్మల ఆరోపించారు. పోలవరం లెఫ్ట్ కెనాల్ పనులను ప్రీ క్లోజర్ చేసి ఉత్తరాంధ్ర ప్రజలపై జగన్ గత ప్రభుత్వం కక్ష్య కట్టిందని మండిపడ్డారు. పోలవరం ఎడమ కాలువ సామర్థ్యాన్ని 17,500 క్యూసెక్కుల నుంచి 8,122 క్యూసెక్కులకు తగ్గిస్తూ ఉత్తరాంధ్ర ప్రయోజనాలకు నాడు జగన్ గండికొట్టారని మంత్రి నిమ్మల ఆగ్రహించారు. అధికారంలోకి రాగానే సీఎం చంద్రబాబు మొదటి ప్రాధాన్యతగా పోలవరం ప్రాజెక్టును సందర్శిస్తే, రెండో ప్రాధాన్యతగా లెఫ్ట్ కెనాల్ పనులను పరిశీలించారని చెప్పారు. కూటమి ప్రభుత్వం రూ.1,460 కోట్లు ఖర్చు చేసి జూన్ నాటికి అనకాపల్లి వరకు గోదావరి జలాలు తీసుకెళ్లేలా పనులు పూర్తి చేస్తున్నట్లు మంత్రి నిమ్మల పేర్కొన్నారు. ఇప్పటివరకూ పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులు 76 శాతం పూర్తి చేశామన్నారు. కుమ్మరిలోవలోని 472 కుటుంబాలకు తమ ప్రభుత్వం రూ.30.38 కోట్ల పరిహారం అందించినట్లు వెల్లడించారు. పోలవరం ఎడమ కాలువ మొదటి నుంచి తుని వరకు ఉన్న 110 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు నిండి 28,557 ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందన్నారు. పిఠాపురం అప్ టేక్ స్లూయిస్ నిర్మాణం పూర్తయితే 67,674 ఎకరాల ఏలేరు ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని నిమ్మల తెలిపారు. ఎడమ ప్రధాన కాలువ ప్రవహించే మార్గమధ్యంలో ఉన్న 143 గ్రామాలకు చెందిన 5.23 లక్షల మంది జనాభాకు తాగునీటి సౌకర్యం లభిస్తుందన్నారు. పాయకారావుపేటకి ఎగువన ఉన్న 98 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులు నిండటం ద్వారా 48,368 ఎకరాల ఆయకట్టుకు నీరందుతుందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

# డ్రగ్స్‌పై ఉక్కుపాదం

### ఈగిల్‌లో డేటా సెంటర్ ఏర్పాటు -ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా

**అమరావతి, ఏప్రిల్25 (ప్రజావినికిడి):**
డ్రగ్స్‌పై ఉక్కుపాదం మోపేందుకు అతి త్వరలో ఈగల్‌లో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నట్లు ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వెల్లడించారు. శనివారం మంగళగిరిలో ఈగల్ హెడ్ క్వార్టర్స్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా మాట్లాడుతూ.. ఏడాదిన్నర క్రితం ఈగల్ వింగ్‌ను ప్రతిష్టాత్మకంగా




ఏర్పాటు చేశామన్నారు. పని తీరుతో ఈగల్‌కు దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చిందని తెలిపారు. ఈగల్‌ను ప్రీమియర్ ఆర్గనైజేషన్‌గా తీర్చిదిద్దుతున్నామన్నారు. గంజాయి పెంపకం, ఉత్పత్తిను నిరోధించేందుకు.. అలాగే ఎన్‌డీపీఎస్ (నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టెన్సెస్) అమలు చేయడంలో ఈగల్ ముందుందని వివరించారు. గతంలో ఆక్టోపస్, గ్రేహౌండ్స్ తరహాలోనే ఈగల్ కూడా బాగా రాణిస్తుందని ఈ సందర్భంగా ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గంజాయి సాగు జీరో చేయగలిగారని చెప్పారు. భవిష్యత్తులో ఈగల్ టీం మరింత యాక్టివ్‌గా పని చేస్తుందని పేర్కొన్నారు. డ్రోన్లు, శాటిలైట్లతో గంజాయి నిర్మూలన చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం గంజాయి, డ్రగ్స్ వినియోగించే వారిపై ఫోకస్ పెడుతున్నామని ఏపీ డీజీపీ తెలిపారు. ఆ క్రమంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నా మన్నారు. డ్రగ్స్, గంజాయిని ఎవరు వినియోగిస్తున్నారు? ఎందుకు వినియోగిస్తున్నారనే కోణంపై దృష్టి సారించామని పేర్కొన్నారు. మొదటి దశలో 10 వేల టెస్టింగ్ కిట్స్ వినియోగించామన్నారు. అలాగే డ్రగ్స్ వినియోగించే వారు.. పేమెంట్స్ ఎలా చేస్తున్నారు? ఎక్కడ నుంచి వాటిని తీసుకు వస్తున్నారు? అనే విషయాలను కూడా పరిశీలిస్తున్నామని ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా వివరించారు. డ్రగ్స్ ఫ్రీ సొసైటీ లక్ష్యంగా ఈగల్ చర్యలు చేపడుతుందని చెప్పారు. ఇంటర్ స్టేట్ డ్రగ్ నెట్ వర్క్‌లపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. 13 కొత్త ఎన్‌డీపీఎస్ కోర్టుల ఏర్పాటుపై ప్రతిపాదనలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఏడు వేల డ్రగ్స్ కేసులు ఉన్నాయని.. అవి ట్రయిల్‌లో ఉన్నాయని గణాంకాలతో సహా డీజీపీ వివరించారు. ఈ కార్యక్రమంలో ఈగల్ ఐ.జి రవికృష్ణతోపాటు పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మే 5నుంచి బెంగాల్లో మహిళలకు స్వేచ్ఛ

### రాత్రి ఒంటిగంట తరవాత కూడా స్వేచ్ఛగా రావచ్చు -ఎన్నికల ప్రచారంలో కేంద్రహోంమంత్రి అమిత్ షా

**కోల్‌కతా, ఏప్రిల్25 (ప్రజావినికిడి):**
ప్రస్తుతం బెంగాలీ మహిళలు భయంతో జీవిస్తున్నారని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అన్నారు. మహిళలు సాయంత్రం ఏడు తర్వాత బయటికి రావొద్దంటూ మమతా బెనర్జీ గతంలో చేసిన వ్యాఖ్యలను అమిత్ షా విమర్శించారు. మే ఐదో తేదీ తర్వాతి నుంచి పశ్చిమ బెంగాల్ మహిళలు రాత్రి ఒంటిగంట తర్వాత కూడా భయం లేకుండా రోడ్లపై తిరగొచ్చని అమిత్ షా పేర్కొన్నారు. పశ్చిమ బెంగాల్‌లోని పూర్బ బర్ధమాన్ జిల్లాలోని జమాల్‌పూర్ గ్రామంలో జరిగిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా పాల్గొన్నారు. రాష్ట్రంలో మహిళల భద్రత విషయంలో విఫలమయ్యారని ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై విమర్శలు గుప్పించారు. 'ఒక మహిళా ముఖ్యమంత్రి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరైన పాలనకు సంకేతమా?' అని ప్రశ్నించారు. భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్న అన్ని రాష్ట్రాల్లోనూ మహిళలు ధైర్యంగా ఉన్నారని, మే 5 తర్వాత బెంగాలీ మహిళల పరిస్థితి కూడా మెరుగుపడుతుందని అన్నారు. తల్లులు, సోదరీమణుల వైపు దురుద్దేశంతో చూసేందుకు ఏ దుండగుడు సాహసించినా, వారిని



జైలులో పెడతామని భారతీయ జనతా పార్టీ హామీ ఇస్తుందన్నారు. గత పదిహేను సంవత్సరాల మమతా బెనర్జీ పాలనలో, అత్యధికంగా నష్టపోయిన వారు మన తల్లులు, సోదరీమణులే. బెంగాల్‌లో మహిళలపై ఎన్నో హింసాత్మక ఘటనల జరిగాయి. మహిళలు రాత్రి 7 గంటల తర్వాత ఇళ్ల నుంచి బయటకు రాకూడదని దీదీ అంటున్నారు. నేను మీకు చెప్పేదేమిటంటే.. 5వ తేదీ తర్వాత, యువతులు రాత్రి 1 గంట తర్వాత కూడా బయటకు రాగలరు. ఏ దుండగుడూ ఆమె వైపు చూడటానికి కూడా సాహసించడని అమిత్ షా హామీనిచ్చారు.

----------------

## గుండె ఆరోగ్యానికి అత్యంత కీలకం విటమిన్ ఇ...




**ఏప్రిల్25 (ప్రజావినికిడి):**
శరీరానికి అవసరమైన ముఖ్యమైన పోషకాలలో విటమిన్ ఇ ఒకటి. ఇది రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా, చర్మ సౌందర్యాన్ని కాపాడటంలో, గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. కండరాల బలానికి కూడా ఇది ఎంతగానో దోహదపడుతుంది.
విటమిన్ ఇ ఒక శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. శరీరంలో ఫ్రీ రాడికల్స్ వల్ల కణాలకు జరిగే నష్టాన్ని నివారించి, వృద్ధాప్య ఛాయలను ఆలస్యం చేస్తుంది. అందుకే ఆరోగ్య నిపుణులు విటమిన్ ఇ అధికంగా ఉండే ఆహారాలను రోజూ తీసుకోవాలని సూచిస్తున్నారు.
మనకు రోజూ లభించే పలు ఆహార పదార్థాలలో విటమిన్ ఇ పుష్కలంగా ఉంటుంది. ముఖ్యంగా బాదం, పొద్దుతిరుగుడు గింజలు, పల్లీల నుంచి తీసిన పీనట్ బటర్‌లో ఇది అధిక మోతాదులో లభిస్తుంది. ఇవి చర్మాన్ని మెరిసేలా చేసి గుండెను బలంగా ఉంచుతాయి. అలాగే, ఆకుకూరల్లో ఒకటైన పాలకూర, బ్రోకోలీ కూడా విటమిన్ ఇకి మంచి మూలాలు. ఇవి కంటి చూపును మెరుగుపరుస్తాయి.పండ్ల విషయానికొస్తే కివీ, అవకాడోలలో విటమిన్ ఇ లభిస్తుంది. వంట నూనెలైన సన్‌ఫ్లవర్ ఆయిల్, ఆలివ్ నూనెలో కూడా ఈ విటమిన్ సమృద్ధిగా ఉండి శరీర కణాలను రక్షిస్తుంది. ఈ ఆహారాలను మన రోజువారీ డైట్‌లో చేర్చుకోవడం ద్వారా విటమిన్ ఇ లోపాన్ని అధిగమించి, సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చు.

# 36 బంతుల్లో సెంచరీ బాదిన వైభవ్ సూర్యవంశీ

క్రికెట్ చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో ఒక 15 ఏళ్ల బాలుడు విధ్వంసం సృష్టించాడు. జైపూర్ వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ కేవలం 36 బంతుల్లోనే శతకం పూర్తి చేసి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచాడు. ఈ అద్భుత ఇన్నింగ్స్‌తో ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు.సవాయ్ మాన్‌సింగ్ స్టేడియంలో జరిగిన ఈ పోరులో వైభవ్ బ్యాటింగ్ చూస్తుంటే మైదానంలో పరుగుల వరద పారిందని చెప్పవచ్చు. టాస్ గెలిచిన హైదరాబాద్ బౌలింగ్ ఎంచుకోగా, బ్యాటింగ్‌కు దిగిన రాజస్థాన్ ఓపెనర్ వైభవ్ మొదటి బంతి నుంచే బౌలర్లపై విరుచుకుపడ్డాడు. కేవలం 36 బంతుల్లోనే 100 పరుగులు పూర్తి చేసిన ఇతని ఇన్నింగ్స్‌లో 12 భారీ సిక్సర్లు, 5 ఫోర్లు ఉండటం విశేషం. అంటే దాదాపు 92 పరుగులు కేవలం బౌండరీల రూపంలోనే రావడం గమనార్హం.అంతర్జాతీయ స్థాయిలో ఎంతో అనుభవం ఉన్న సన్‌రైజర్స్ బౌలర్లను ఈ చిన్న కుర్రాడు గల్లీ క్రికెట్ రేంజ్‌లో ఆడుకున్నాడు. వేగంగా వస్తున్న బంతులను అలవోకగా స్టాండ్స్‌లోకి పంపిస్తూ స్టేడియంలోని అభిమానులను ఉర్రూతలూగించాడు. పవర్‌ప్లే ముగిసే సమయానికే రాజస్థాన్ స్కోరును ఆకాశానికి తీసుకెళ్లిన వైభవ్, ప్రతి బౌలర్‌ను లక్ష్యంగా చేసుకుని విరుచుకుపడ్డాడు. అతనిలోని ఆత్మవిశ్వాసం, బంతిని బాదే తీరు చూస్తుంటే భవిష్యత్తు భారత క్రికెట్‌కు ఒక ధ్రువతార దొరికిందని విశ్లేషకులు



భావిస్తున్నారు. గతంలో ఐపీఎల్‌లో అత్యంత వేగవంతమైన సెంచరీ రికార్డు క్రిస్ గేల్ (30 బంతులు) పేరిట ఉండగా, టీనేజ్ వయసులో ఇంత తక్కువ బంతుల్లో శతకం బాదిన ఘనత మాత్రం వైభవ్‌కే దక్కుతుంది. ఈ అద్భుత ప్రదర్శనతో వైభవ్ సూర్యవంశీ రాత్రికి రాత్రే గ్లోబల్ స్టార్‌గా మారిపోయాడు. 15 ఏళ్ల వయసులో ఒత్తిడిని అధిగమించి, ఇంతటి భారీ ఇన్నింగ్స్ ఆడటం క్రికెట్ పండితులను సైతం ఆశ్చర్యానికి గురిచేస్తోంది.వైభవ్ ఇన్నింగ్స్ ధాటికి సన్‌రైజర్స్ హైదరాబాద్ బౌలింగ్ లైనప్ పూర్తిగా చెల్లాచెదురైపోయింది. స్టేడియం నలుమూలలా సిక్సర్ల వర్షం కురిపించిన ఈ యువ ఆటగాడు, రాజస్థాన్ రాయల్స్ జట్టుకు భారీ స్కోరును అందించాడు. ఈ సీజన్‌లోనే కాకుండా ఐపీఎల్ చరిత్రలోనే ఇది అత్యుత్తమ ఇన్నింగ్స్‌లలో ఒకటిగా నిలిచిపోవడం ఖాయం. భవిష్యత్తులో ఈ వండర్ కిడ్ మరెన్ని అద్భుతాలు చేస్తాడో వేచి చూడాలి.



# సృష్టించిన కేఎల్ రాహుల్..

ఐపీఎల్ చరిత్రలో అరుదైన రికార్డు నమోదైంది. టీమిండియా స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్ ఐపీఎల్ టోర్నీలో 150 పరుగులు సాధించిన మొట్టమొదటి భారతీయ క్రికెటర్‌గా సరికొత్త చరిత్ర సృష్టించాడు. ఇప్పటివరకు ఈ మెగా టోర్నీలో ఒక ఇన్నింగ్స్‌లో 150కి పైగా పరుగులు సాధించిన ఘనత కేవలం వెస్టిండీస్ దిగ్గజం క్రిస్ గేల్, న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ బ్రెండన్ మెకల్లమ్ పేరిట మాత్రమే ఉండేది. ఇప్పుడు ఆ ఎలైట్ జాబితాలో కేఎల్ రాహుల్ చేరాడు. తన అద్భుతమైన ఇన్నింగ్స్‌తో మైదానంలో సిక్సర్లు, ఫోర్ల వర్షం కురిపించి అభిమానులను ఉర్రూతలూగించాడు. పదునైన బౌలింగ్‌ను సైతం ధీటుగా ఎదుర్కొంటూ ఏ దశలోనూ తగ్గకుండా స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. స్వదేశీ ఆటగాళ్లలో ఇప్పటివరకు ఉన్న అత్యధిక వ్యక్తిగత స్కోరు రికార్డులన్నింటినీ చెరిపేస్తూ భారత క్రికెట్ అభిమానులకు మరపురాని ఆనందాన్ని పంచాడు. ఎంతో కాలంగా ఊరిస్తున్న ఈ భారీ స్కోరును అందుకున్న తొలి భారతీయుడిగా రాహుల్ పేరు సువర్ణాక్షరాలతో లిఖించబడింది. ఐపీఎల్ ప్రారంభమైనప్పటి నుంచి దేశవాళీ బ్యాటర్లు ఎవరికీ సాధ్యంకాని అరుదైన ఫీట్‌ను సాధించి అంతర్జాతీయ క్రికెట్‌లో తనదైన ముద్ర వేశాడు. గత రికార్డులను ఒకసారి నిశితంగా పరిశీలిస్తే, 2013 ఐపీఎల్ సీజన్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరపున బరిలోకి దిగిన క్రిస్ గేల్ అజేయంగా 175 పరుగులు చేసి అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అలాగే 2008 ప్రారంభ సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ బ్యాటర్ బ్రెండన్ మెకల్లమ్ ఆర్సీబీపై 158 పరుగులు సాధించాడు.

# భారీ టార్గెట్‌ను చేజ్ చేసిన పంజాబ్

**ప్రియాన్ష్ ఆర్య, ప్రభుసిమ్రన్ మెరుపు ఆరంభం**

**కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ సమయోచిత బ్యాటింగ్**

టార్గెట్ 265.. టోర్నీలోనే బెస్ట్ బౌలింగ్ సైడ్ అని పేరు తెచ్చుకన్న ఢిల్లీ.. ఎంత బ్యాటింగ్ లైనప్ ఉన్నా, ఇంత భారీ టార్గెట్ అంటే ప్రెజర్‌లో కష్టమే అనుకున్నారు. కానీ 265 కాదు కదా.. 300 టార్గెట్ కూడా ఈజీగా ఛేజింగ్ చేసేలా ఉన్నారు పంజాబ్ కింగ్స్. ఢిల్లీ నిర్దేశించిన భారీ లక్ష్యాన్ని మరో 7 బంతులు మిగిలి ఉండగానే కొట్టి పడేశారు. ఓపెనర్లు ప్రియాన్ష్ ఆర్య, ప్రభుసిమ్రన్ ప్రారంభించిన మెరుపు ఆరంభాన్ని అందిస్తే.. సర్పంచ్ సాబ్ దిమ్మతిరిగే ఫినిషింగ్ ఇచ్చాడు. ప్రభుసిమ్రన్ సింగ్ అయితే ఆకాశమే హద్దుగా చెలరేగిపోయాడు. కేవలం 29 బంతుల్లో 76 (9 ఫోర్లు, 5 సిక్సులు) పరుగులు సాధించాడు. ప్రియాన్ష్ సైతం కేవలం 17 బంతుల్లో 43 (2 ఫోర్లు, 5 సిక్సులు) బాదాడు. వీరిద్దరు ఔటైన తర్వాత వచ్చిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్.. 36 బంతుల్లో 71 (3 ఫోర్లు, 7 సిక్సులు) పరుగులు బాది.. జట్టుకు విజయాన్ని అందించాడు. ఇక ఢిల్లీ బౌలర్లలో కుల్దీప్ 2 వికెట్లు పడగొట్టగా.. విప్రాజ్, అక్షర్ చెరో వికెట్ తీసుకున్నారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఢిల్లీ.. నిర్ణీత 20 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి 264 పరుగులు సాధించింది. కేఎల్ రాహుల్, నితీష్ రాణా ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. కేఎల్ రాహుల్ కేవలం 67 బంతుల్లో 152 (16 ఫోర్లు, 9 ఫోర్లు) పరుగులు బాదగా.. నితీష్ రాణా 44 బంతుల్లో 91 (11 ఫోర్లు, 4 సిక్సులు) పరుగులు సాధించాడు. ఆరంభంలో



పథుమ్ నిస్సంక (11) తక్కువ పరుగులకే ఔటయ్యాడు. ఐతే, వన్‌డౌన్‌లో వచ్చిన నితీష్ రాణాతో కలిసి కేఎల్ రాహుల్ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. వీరిద్దరు కలిసి రెండో వికెట్‌కు ఏకంగా 220 పరుగులు జతచేశారు. 19వ ఓవర్‌లో నితీష్ ఔటయ్యాడు. ఇక పంజాబ్ బౌలర్లలో అర్షదీప్, బార్ట్‌లెట్ చోరో వికెట్ తీసుకున్నారు. అనంతరం పంజాబ్ కింగ్స్ 18.5 ఓవర్లలో 265 పరుగులు చేసి గెలుపొందింది. ప్రభ్‌సిమ్రాన్ సింగ్(26 బంతుల్లో 9 ఫోర్లు, 5 సిక్స్‌లతో 76), ప్రియాన్ష్ ఆర్య(17 బంతుల్లో 2 ఫోర్లు, 5 సిక్స్‌లతో 43), శ్రేయస్ అయ్యర్(36 బంతుల్లో 3 ఫోర్లు, 7 సిక్స్‌లతో 71 నాటౌట్) విధ్వంసకర బ్యాటింగ్‌తో చెలరేగారు. ఢిల్లీ బౌలర్లలో కుల్దీప్ యాదవ్(2/46) రెండు వికెట్లు తీయగా.. అక్షర్ పటేల్, విప్రజ్ నిగమ్ తలో వికెట్ తీసారు. 28, 35 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద శ్రేయస్ అయ్యర్ ఇచ్చిన రెండు సునాయస క్యాచ్‌లను కరుణ్ నాయర్ నేలపాలు చేశాడు. విప్రజ్ నిగమ్ బౌలింగ్‌లో ఒకటి కుల్దీప్ యాదవ్ బౌలింగ్‌లో మరో క్యాచ్‌ను కరుణ్ నాయర్ అందుకోలేక పోయాడు. ఈ అవకాశాలతో చెలరేగిన శ్రేయస్ అయ్యర్.. పంజాబ్ కింగ్స్ విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు. ఇన్నింగ్స్ ఆరంభంలో ప్రియాన్ష్ ఆర్య ఇచ్చిన క్యాచ్‌ను లుంగి ఎంగిడి నేలపాలు చేశాడు. ఈ క్యాచ్ అందుకునే క్రమంలో అతను తీవ్రంగా గాయపడి మ్యాచ్‌కు దూరమయ్యాడు. క్యాచ్‌తో పాటు అతని గైర్హాజరీ ఢిల్లీ క్యాపిటల్స్ విజయవకాశాలను దెబ్బతీసింది. అక్షర్ పటేల్ వేసిన 9వ ఓవర్‌లో కూపర్ కానల్లీ ఇచ్చిన క్యాచ్‌ను ముఖేష్ కుమార్ అందుకొని బౌండరీ లైన్ తాకాడు. దాంతో ఈ క్యాచ్ కాస్త సిక్సర్‌గా మారింది. ఓవరాల్‌గా నాలుగు క్యాచ్ డ్రాప్స్ ఢిల్లీ క్యాపిటల్స్ పతనాన్ని శాసించాయి. లుంగి ఎంగిడి గాయపడక పోయినా ఫలితం మరోలా ఉండేది. కట్టడిగా బౌలింగ్ చేయడంలో ఎంగిడి దిట్ట. కానీ తీవ్రమైన గాయంతో అతను మైదానం వీడాల్సి వచ్చింది.

# సింధు కంటి పక్కన వింత పరికరం!?



ఇటీవల జరిగిన ఉబెర్ కప్ మ్యాచ్ లో భారత బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు కంటి పక్కన(కణత భాగంలో) ఓ స్టిక్కర్ లాంటి పరికరాన్ని ధరించి కనిపించింది. మ్యాచ్ జరుగుతున్నంత సేపు ఆ పరికరం అందరి దృష్టిని ఆకర్షించింది. అసలు అది ఏంటి? ఆటలో దానికి ఉన్న ప్రాముఖ్యత ఏంటనే చర్చ క్రీడా ప్రపంచంలో మొదలైంది. నిజానికి అది ఓ అత్యాధునిక పరికరం.. దీనిని 'టెంపుల్' అని పిలుస్తున్నారు. ఈ పరికరం అథ్లెట్ల మానసిక స్థితిని అంచనా వేయడానికి రూపొందించబడింది. ఇది ప్రధానంగా మెదడులోని రక్త ప్రసరణను, ఆలోచనల తీవ్రతను, ఏకాగ్రత స్థాయిలను ట్రాక్ చేస్తుంది. ఆట సమయంలో క్రీడాకారులు ఎంత ఒత్తిడికి లోనవుతున్నారు? వారు ఏ సమయంలో అత్యంత ఏకాగ్రతతో ఉన్నారు? వంటి అంశాలను ఈ పరికరం డేటా రూపంలో విశ్లేషిస్తుంది. అథ్లెట్ల 'మెంటల్ స్టేటస్'ను అర్థం చేసుకోవడం ద్వారా వారి ప్రదర్శనను మరింత మెరుగుపరచడానికి ఇది ఉపయోగపడుతుంది. ఈ వినూత్న ప్రాజెక్ట్ వెనుక ప్రముఖ వ్యాపారవేత్తలు ఉన్నారు. జొమాటో ఫౌండర్ దీపిందర్ గోయల్ టీమ్ ఈ పరికరాన్ని అభివృద్ధి చేసింది. అత్యంత ఆసక్తికరమైన విషయం ఏమిటంటే.. పీవీ సింధు భర్త వెంకట దత్తసాయి కూడా ఈ ప్రాజెక్ట్‌లో భాగస్వామిగా ఉన్నారు. ఓ రకంగా చెప్పాలంటే.. స్పోర్ట్స్ టెక్నాలజీలో ఇదొక కొత్త విప్లవం అని చెప్పవచ్చు. ప్రస్తుతం ఈ 'టెంపుల్' పరికరం ఇంకా టెస్టింగ్ దశలోనే ఉంది. ఓ అంతర్జాతీయ మ్యాచ్‌లో ప్రయోగాత్మకంగా దీన్ని మొదటిసారిగా పీవీ సింధుపై పరీక్షించారు. మైదానంలో ఆటగాళ్ల మెదడు ఏ విధంగా స్పందిస్తుందో తెలుసుకోవడానికి ఈ డేటా కోచ్‌లకు, శాస్త్రవేత్తలకు ఎంతో కీలకం కానుంది. భవిష్యత్తులో ఈ టెక్నాలజీ క్రీడా ప్రపంచంలో మరింత కీలకంగా మారే అవకాశం కనిపిస్తోంది.

# సాయి సుదర్శన్ సెంచరీ చేసినా గుజరాత్‌కు నిరాశే



డిఫెండింగ్ చాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఈ సీజన్‌లోనూ అదరగొడుతూ మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. సాయి సుదర్శన్ సెంచరీతో విజృంభించినా కూడా గుజరాత్ టైటాన్స్‌కు నిరాశే ఎదురైంది. విరాట్ కోహ్లీ, పడిక్కల్ వేగంగా చేసిన అర్ధ సెంచరీలతో మిగతా బ్యాటర్లు దూకుడుగా ఆడడంతో బెంగళూరు ఐదో విజయాన్ని సొంతం చేసుకుంది. టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్‌లలో 3 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. శుభ్‌మన్ గిల్‌తో కలిసి సాయి సుదర్శన్ అదిరే ఆరంభమిచ్చారు. ఓపెనర్ సాయి సుదర్శన్(100) సంచలన ఇన్నింగ్స్ ఆడి సెంచరీ నమోదు చేశాడు. బౌలర్లను ఎడాపెడా ఉతికేసిన సాయి శతకం బాట పట్టాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(32)తో రాణించగా.. జోస్ బట్లర్(25) మెరిశాడు. జేసన్ హోల్డర్(23 నాటౌట్), వాషింగ్టన్ సుందర్ (19) కొన్ని షాట్లు ఆడడంతో గుజరాత్ భారీ స్కోర్ నమోదుచేసింది. పరుగులకు కళ్లెం వేసినా వికెట్లు తీయడంలో బెంగళూరు బౌలర్లు విఫలమయ్యారు. అతికష్టంగా మూడు వికెట్లు తీయగా.. భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, సుయాశ్ శర్మ ఒక్కో వికెట్ పడగొట్టారు. గుజరాత్ విధించిన లక్ష్యాన్ని రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు ఐదు వికెట్ల నష్టానికి 18.5 ఓవర్‌లలోనే ఛేదించింది. విరాట్ కోహ్లీ (81) భారీ ఇన్నింగ్స్ ఆడగా.. పడిక్కల్ అదే స్థాయిలో దూకుడుగా ఆడి అర్ధ సెంచరీ నమోదు చేశాడు. 44 బంతుల్లో కోహ్లీ 81 పరుగులు చేయగా.. వాటిలో 8 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. జాకబ్ బెతెల్ 14 పరుగులకే ఔటయిన వేళ క్రీజులోకి వచ్చిన పడిక్కల్ 27 బంతుల్లో 55 పరుగులు చేసి ధనాధన్ అర్ధ సెంచరీ నమోదు చేశాడు. కెప్టెన్ రజత్ పాటిదార్ (8), జితేశ్ శర్మ (10), టిమ్ డేవిడ్ (10) కొంత స్కోర్ చేయగా.. ఆఖరులో కృనాల్ పాండ్యా భారీ షాట్లు ఆడి జట్టుకు విజయాన్ని అందించాడు.బ్యాటర్లు చేసిన లక్ష్యాన్ని గుజరాత్ బౌలర్లు కాపాడలేకపోయారు. మొదట దూకుడుగా ప్రదర్శన కనబర్చినా ఆవగింజంతా అదృష్టం కూడా కలిసిరావడంలో బెంగళూరు ఓటమిపాలైంది. రషీద్ ఖాన్ 2 వికెట్లు తీయగా.. జేసన్ హోల్డర్, సిరాజ్ తలా ఒక్కో వికెట్ తీశారు.

# ఆర్సీబీ ఖాతాలో చెత్త రికార్డు..

ఐపీఎల్ 2026 సీజన్లో భాగంగా బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో గుజరాత్ టైటాన్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ ఘనవిజయం సాధించింది. మ్యాచ్ గెలుపొందినా కానీ ఆర్సీబీ ఓ చెత్త రికార్డును తన పేరిట లిఖించుకుంది. ఈ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ బ్యాటర్ సాయి సుదర్శన్ అద్భుత సెంచరీతో చెలరేగడంతో.. ఐపీఎల్ చరిత్రలో ప్రత్యర్థి ఆటగాళ్లకు అత్యధిక సెంచరీలు(15) సమర్పించుకున్న మొదటి జట్టుగా ఆర్సీబీ నిలిచింది. ఇప్పటివరకు 14 సెంచరీలతో కోల్‌కతా నైట్ రైడర్స్ పేరిట ఉన్న ఈ రికార్డును ఆర్సీబీ అధిగమించి ఈ చెత్త రికార్డులో అగ్రస్థానానికి చేరుకుంది. ఈ మ్యాచ్ కేవలం ఆర్సీబీకి చేదు జ్ఞాపకాన్ని మిగల్చడమే కాకుండా సాయి సుదర్శన్ కెరీర్లో ఓ మైలురాయిగా నిలిచిపోయింది. సాయి సుదర్శన్ తన సెంచరీ ద్వారా ఐపీఎల్‌లో అత్యంత వేగంగా 2000 పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు. కేవలం 47 ఇన్నింగ్స్‌ల్లోనే సాయి సుదర్శన్ ఈ ఘనత సాధించి, దిగ్గజ ఆటగాడు క్రిస్ గేల్ (48 ఇన్నింగ్స్‌లు) రికార్డును తుడిచిపెట్టాడు. ఐపీఎల్ చరిత్రలో అత్యంత వేగంగా ఈ మైలురాయిని చేరుకున్న ఆటగాళ్ల జాబితాలో సుదర్శన్ ఇప్పుడు అగ్రస్థానంలో ఉన్నాడు. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన గుజరాత్ టైటాన్స్ నిర్ణీత 20 ఓవర్లలో 205 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఓపెనర్లు సాయి సుదర్శన్, శుభ్‌మన్ గిల్ మొదటి వికెట్‌కు 128 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి జట్టుకు బలమైన పునాది వేశారు. గిల్ 32 పరుగులకు ఔట్ అయినప్పటికీ,



సుదర్శన్ తన దూకుడును కొనసాగించి మూడో ఐపీఎల్ సెంచరీని నమోదు చేశాడు. చివర్లో జేసన్ హోల్డర్ 10 బంతుల్లో 23 పరుగులు చేసి జట్టు స్కోరును 200 దాటించాడు. 206 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్సీబీకి విరాట్ కోహ్లీ వెన్నెముకగా నిలిచాడు. వాషింగ్టన్ సుందర్ చేతిలో డకౌట్ గండం నుంచి తప్పించుకున్న కోహ్లీ.. ఆ తర్వాత వెనుదిరిగి చూడలేదు. కేవలం 44 బంతుల్లోనే 81 పరుగులు బాది జట్టును విజయం అంచులకు చేర్చాడు. కోహ్లీ ఇన్నింగ్స్‌లో సిక్సర్లు, ఫోర్ల వర్షం కురవడంతో గుజరాత్ బౌలర్లు నిస్సహాయంగా ఉండిపోయారు. ఆర్సీబీ ఈ లక్ష్యాన్ని 19వ ఓవర్లోనే పూర్తి చేసి మరో అద్భుత విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. బ్యాటింగ్ స్వర్గధామంగా భావించే చిన్నస్వామి స్టేడియంలో ఆర్సీబీ బౌలర్లు మరోసారి భారీగా పరుగులు సమర్పించుకోవడం ఆ జట్టు అభిమానులను నిరాశకు గురిచేసింది.

# నాగార్జున నమ్మకపోతే వర్మ కెరీర్ ముగిసిపోయేది: జేడీ చక్రవర్తి



టాలీవుడ్ నటుడు జేడీ చక్రవర్తి తాను నటించిన తాజా చిత్రం 'గాయపడ్డ సింహం' ప్రమోషన్లలో బిజీగా ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తన సినీ కెరీర్‌ను మలుపు తిప్పిన 'శివ' సినిమా షూటింగ్ మొదటి రోజు జరిగిన ఒక అద్భుతమైన సంఘటనను గుర్తు చేసుకున్నారు.

"షూటింగ్ మొదటి రోజే ఒక భారీ యాక్షన్ సీక్వెన్స్ ప్లాన్ చేశారు. అప్పటి టాప్ ఫైట్ మాస్టర్ రాజు గారు టైర్లు కాల్చడం, పొగ ఎఫెక్ట్స్ వంటివి డిజైన్ చేశారు. కానీ అప్పుడే ఇండస్ట్రీకి పరిచయమవుతున్న ఆర్జీవీ... అవన్నీ వద్దని, తనకు నేచురల్‌గా కావాలని ముక్కుసూటిగా చెప్పేశారు.ఒక కొత్త దర్శకుడు అంతటి మాస్టర్ ఆలోచనను కాదనడం అప్పట్లో చర్చనీయాంశమైంది. అయితే హీరో నాగార్జున మాత్రం వర్మ ప్రతిభను నమ్మి ఆయనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారు, ఆ నమ్మకమే నేడు ఆర్జీవీని ఈ స్థాయిలో నిలబెట్టింది" అని జేడీ విశ్లేషించారు. లేకపోతే ఆయన కెరీర్ అప్పుడే ముగిసిపోయేదని అన్నారు. రామ్ గోపాల్ వర్మ ముక్కుసూటి మనిషి అని, ఎవరి అభిప్రాయాలకు లొంగకుండా తన విజన్‌తోనే సినిమాను తెరకెక్కించే వారని జేడీ కొనియాడారు.

# 'నా పేరు కరసామి'..

## పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో ధనుష్ 'కర' టీజర్ రిలీజ్





విలక్షణ నటుడు ధనుష్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'కర'. విఘ్నేశ్ రాజా దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమా తెలుగు టీజర్‌ను శుక్రవారం మేకర్స్ విడుదల చేశారు. టీజర్ ఆద్యంతం ఉత్కంఠభరితంగా, పవర్‌ఫుల్ డైలాగ్స్‌తో సినిమాపై అంచనాలను భారీగా పెంచింది. ఏప్రిల్ 30న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు. తెలుగు రాష్ట్రాల్లో విఘ్నేశ్వర ఎంటర్టైన్మెంట్స్, ఆర్ స్టార్ లాజిస్టిక్స్ పతాకాలపై సిహెచ్ సతీష్ కుమార్, రాజేష్ కుమార్ బొబ్బర ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు.టీజర్‌లో వినిపించిన డైలాగ్స్ సినిమా కథాంశాన్ని, హీరో పాత్ర తీవ్రతను స్పష్టం చేస్తున్నాయి. "పంటో.. గడ్డో, పాపమో.. పుణ్యమో, తను నాటింది.. తనే నరుక్కోవాలి. నేను నాటిన విత్తనం ఇప్పుడు కోత కొచ్చింది. అంత కంటే ముందు నామీద పడ్డ మచ్చని తుడిచేయాలి. నన్ను నమ్ముకున్న వారిని ముందుకు తీసుకెళ్లాలి. నా పేరు కరసామి" అంటూ ధనుష్ చెప్పే సంభాషణలు ఆకట్టుకుంటున్నాయి. తనపై పడిన నిందను తుడిచివేసి, తన వారిని కాపాడుకునే ఓ యువకుడి ప్రయాణమే ఈ సినిమా అని టీజర్ చూస్తే అర్థమవుతోంది. టైటిల్ పాత్ర పోషిస్తున్న ధనుష్, ఇందులో పలు విభిన్న షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారు. ఒకవైపు సమస్యలతో సతమతమయ్యే యువకుడిగా, మరోవైపు ఎమోషన్స్‌ను అదుపులో పెట్టుకున్న పరిణతి చెందిన వ్యక్తిగా ఆయన నటనలో వేరియేషన్స్ ఆకట్టుకోనున్నాయి.కుష్మిత గణేష్ సమర్పణలో డాక్టర్ ఇషారి కె. గణేష్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ధనుష్ సరసన 'ప్రేమలు' ఫేమ్ మమిత బైజు హీరోయిన్‌గా నటిస్తోంది. ఇప్పటికే విడుదల చేసిన పోస్టర్లకు మంచి స్పందన రాగా, తాజాగా విడుదలైన టీజర్‌తో సినిమాపై బజ్ మరింత పెరిగింది.

# నిర్మాతగా కొత్త అవతారం?



విరూపాక్ష వంటి బ్లాక్‌బస్టర్ విజయంతో ఫుల్ జోష్‌లోకి వచ్చిన హీరో సాయి దుర్గ తేజ్, ఆ తర్వాత కొంతకాలం సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం తేజ్ తన కెరీర్ లోనే అత్యంత భారీ బడ్జెట్ తో తెరకెక్కుతున్న సం బరాల ఏటి గట్టు చిత్ర షూటిం గ్‌లో బిజీగా ఉన్నా రు. దాదాపు ఏడాది కాలంగా నిర్మాణంలో ఉన్న ఈ సినిమా కథ ఎంపిక నుంచి క్యారెక్టరైజేషన్, ఫిజికల్ ట్రాన్స్‌ఫర్మేషన్ వరకు ప్రతి అంశంలోనూ తేజ్ కష్టపడుతున్నాడని తెలిసింది. హీరో సాయి దుర్గ తేజ్ చేతిలో ఇప్పటికే పలు ఆసక్తికరమైన ప్రాజెక్టులు ఉన్నాయి. దర్శకుడు సుజీత్‌తో పాటు సందీప్ తో కూడా కొత్త సినిమాలు చేయనున్నట్లు టాక్ వినిపిస్తోంది. వీటితో పాటు మరో రెండు ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నాయని వినికిడి. సంబరాల ఏటి గట్టు విడుదలైన వెంటనే ఆ కొత్త ప్రాజెక్టులపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముంది. ఇక నటుడిగా మాత్రమే కాకుండా నిర్మాతగా కూడా మారేందుకు ఆయన సిద్ధమవుతున్న ట్లు సమాచారం. విజయ్ దుర్గ ప్రొడక్షన్స్ పేరుతో కొత్త బ్యానర్ ప్రారంభించేందుకు తేజ్ రెడీ అవుతున్నారట. త్వరలోనే ఆ నిర్మాణ సంస్థపై అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని తెలిసింది. ఆ బ్యానర్ మొదటి సినిమాలో తేజ్ స్వయంగా హీరోగా నటిస్తారా? లేక కొత్త టాలెంట్ ను ప్రోత్సహించేందుకు నిర్మాణ సంస్థను ప్రారంభిస్తున్నారా? అన్నది తెలియాల్సి ఉంది.

# అక్షయ కుమార్ కుమార్తెకు లైంగిక వేధింపులు.. ఒకరి అరెస్ట్



బాలీవుడ్ స్టార్ నటుడు అక్షయ కుమార్ కుమార్తెకు లైంగిక వేధింపుల కేసులో మహారాష్ట్ర సైబర్ క్రైమ్ పోలీసులు ఒకరిని అరెస్ట్ చేశారు. ఈ విషయాన్ని మహారాష్ట్ర సైబర్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు యశస్వీ మీడియాకు వెల్లడించారు. తన కుమార్తె వేధింపులకు గురవుతున్నట్లు అక్షయ్ కుమర్ స్వయంగా అధికారుల దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ధైర్యంగా తనకు ఎదురైన ఇబ్బందిని చెప్పడం వల్లే నిందితుడిని పట్టుకోవడం సాధ్యమందని తెలిపారు.

గతేడాది అక్టోబర్‌లో ముంబై పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో అక్షయ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సైబర్ క్రైమ్ గురించి అక్షయ్ మాట్లాడుతూ.. తన ఇంట్లో జరిగిన ఓ ఘటన గురించి తెలిపారు. తన కుమార్తె ఆన్‌లైన్‌లో గేమ్స్ ఆడుతుండగా.. గుర్తు తెలియని ఓ వ్యక్తి ఆమెకు అసభ్యకరంగా మెసేజ్ చేశాడని అన్నారు. ఆమె న్యూడ్ ఫోటోలను పంపించాలని అతను అడిగాడని పేర్కొన్నారు. ఈ విషయం అక్షయ్ కుమార్తె ఇంట్లో చెప్పడంతో వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. పాఠశాల విద్యార్థులకు సైబర్ క్రైమ్‌పై అవగాహన కల్పించేలా సైబర్ ఎడ్యుకేషన్‌ను వీక్లీ సబ్జెక్ట్‌గా పెట్టాలని ప్రభుత్వానికి సూచించారు.




# స్టైలిష్ లుక్ లో తమన్నా..

బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు తన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న తమన్నా భాటియా మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారారు. షూటింగ్స్ తో బిజీగా ఉన్నప్పటికీ, అభిమానులతో టచ్ లో ఉండేందుకు ఆమె ఎప్పటికప్పుడు సోషల్ మీడియాలో ఫోటోలు, అభిప్రాయాలు పంచుకుంటూ వస్తోంది. తాజాగా ఆమె షేర్ చేసిన ఫోటోలు, పోస్ట్ నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. ఇటీవల జరిగిన ఈు అత్యంత ప్రభావవంతమైన యువ భారతీయులు 2026 అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న తమన్నా, ఆ ఎక్స్పీరియన్స్ ను అభిమానులతో పంచుకున్నారు. ఆ సందర్భంగా ఆమె రాసుకొచ్చిన ఎమోషనల్ కామెంట్స్ అందరి దృష్టి ఆకర్షిస్తున్నాయి. ఆ ఈవెంట్ లో ఉన్న ఎన్విరాన్మెంట్, సహచరుల మధ్య ఉన్న అనుబంధం తనకు ఎంతో ప్రత్యేకంగా అనిపించిందని పేర్కొంది.'ఆ రాత్రి ఇప్పటికీ నా మనసులో ఉంది. అందరూ ఒకరికి ఒకరు సపోర్ట్ చేస్తూ, నిజమైన ఆనందాన్ని పంచుకున్నారు. విభిన్న రంగాల్లో ఉన్న వ్యక్తుల ప్రయాణాలను చూసి గర్వంగా అనిపించింది' అని ఆమె తన పోస్ట్ లో తెలిపారు. సహచరులు ఒకరిని ఒకరు అభినందించుకోవడం, ఎంకరేజ్ చేసుకోవడం వంటి అంశాలు తనను ఎంతగానో ప్రభావితం చేశాయని వెల్లడించారు తమన్నా. అలాగే ఆ రోజు తాను ఎలా రెడీ అయ్యారో అమ్మడు వివరించారు. సాధారణంగా తొందరపడే తనకు, ఈసారి మాత్రం ప్రతి అంశాన్ని ఆస్వాదిస్తూ నెమ్మదిగా రెడీ అయ్యానని చెప్పింది. డ్రెస్సింగ్ నుంచి స్టైలింగ్ వరకు ప్రతి చిన్న విషయానికీ ఇంపార్టెన్స్ ఇచ్చినట్లు వెల్లడించింది. ఆ ప్రాసెస్ ను ఎంతో ఎంజాయ్ చేశానని తెలిపింది. ఆ ఈవెంట్ లో తమన్నా ధరించిన డ్రెస్ కూడా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# పెద్ది.. ఆ డేట్ వెనుక ఎన్నో ఆలోచనలు

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా కాంబినేషన్లో వస్తున్న 'పెద్ది' చిత్రంపై అంచనాలు భారీగా ఉన్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ మొదలైనప్పటి నుండి రిలీజ్ డేట్ విషయంలో రకరకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి. మొదట జూన్ 4న సినిమా వస్తుందని ప్రచారం జరిగినా, లేటెస్ట్ గా అందుతున్న సమాచారం ప్రకారం మేకర్స్ మరో డేట్‌ను ఖరారు చేశారు. కేవలం సెంటిమెంట్ కోసం కాకుండా, పక్కా బిజినెస్ లెక్కలతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ డేట్ మార్పు వెనుక ఉన్న అసలు కారణాలు ఇప్పుడు ఫిల్మ్ నగర్ లో ఆసక్తికరంగా మారాయి. అసలు విషయం ఏంటంటే, 'పెద్ది' సినిమాను జూన్ 25న విడుదల చేయడానికి చిత్ర బృందం మొగ్గు చూపుతోంది. జూన్ మొదటి వారంలో స్కూళ్లు రీఓపెన్ అయ్యే హడావిడి ఉండటంతో ఫ్యామిలీ ఆడియన్స్ థియేటర్లకు రావడం కష్టమని భావించి జూన్ 4 ఆప్షన్‌ను పక్కన పెట్టారు. అదే 25వ తేదీ అయితే నెలాఖరు కావడంతో పాటు శాలరీలు పడే టైమ్, దీనివల్ల ఓపెనింగ్స్‌కు ప్లస్ అవుతుంది.

అంతేకాకుండా యూఎస్ మార్కెట్‌లో జూలై వీకెండ్ అడ్వాంటేజ్ కూడా ఈ సినిమాకు కలిసి వస్తుంది. ఓవర్సీస్ వసూళ్లపై కన్నేసిన చరణ్ టీమ్, ఈ లాంగ్ రన్ స్ట్రాటజీతోనే జూన్ 25ను లాక్ చేసినట్లు సమాచారం. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఇప్పటికే 90 శాతం చిత్రీకరణ పూర్తవ్వగా, మే మొదటి వారంలో శ్రుతి హాసన్‌తో ఒక స్పెషల్ ఐటెం సాంగ్ షూట్ చేయబోతున్నారు. జాన్వీ కపూర్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటం మరో విశేషం. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా తెరకెక్కుతున్న ఈ కథ బి, సి సెంటర్ల ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అవుతుందని మేకర్స్ నమ్ముతున్నారు. ల్ అందుకే ప్రమోషన్లకు కూడా తగినంత సమయం దొరికేలా జూన్ నెలాఖరును ఎంచుకున్నారు. వృద్ధి సినిమాస్, మైత్రీ మూవీ మేకర్స్ సంయుక్తంగా ఈ భారీ ప్రాజెక్టును నిర్మిస్తున్నాయి. రామ్ చరణ్‌కు 'ఆర్ఆర్ఆర్' తర్వాత గ్లోబల్ మార్కెట్ పెరిగినప్పటికీ, సోలో హీరోగా తన బాక్సాఫీస్ స్టామినాను నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. బుచ్చిబాబు తన మార్క్ సెన్సిబిలిటీస్‌తో ఈ కథను చాలా ఇంటెన్సివ్ గా తీర్చిదిద్దినట్లు తెలుస్తోంది. రెహమాన్ ఇచ్చే మ్యూజిక్, సినిమాలో ఉండే ఎమోషనల్ సీన్లు ఆడియన్స్‌కు కొత్త అనుభూతిని ఇస్తాయని టాక్. డిస్ట్రిబ్యూటర్లకు కూడా జూన్ 25 సేఫ్ డేట్ అని అనిపించడంతో, అందరూ ఈ డేట్‌కే ఓటు వేశారు. త్వరలోనే దీనిపై ఒక అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. మొత్తానికి 'పెద్ది' రిలీజ్ విషయంలో మేకర్స్ చాలా తెలివిగా అడుగులు వేస్తున్నారు. కేవలం హడావిడిగా సినిమాను థియేటర్లలోకి తీసుకురాకుండా, వసూళ్లు వచ్చే అవకాశం ఉన్న సమయాన్ని ఎంచుకున్నారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613